
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం, 03, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## 97 శాతం పింఛన్ల పంపిణీ
# సంతృప్తినిచ్చింది

- సీఎం నారా చంద్రబాబు నాయుడు



**అమరావతి,మహానాడు:** ఒకటో తేదీన ఇంటి వద్దకు వెళ్లి 64 లక్షల మందికి రూ.2,737 కోట్ల పింఛన్లను పంపిణ చేయడం తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులో రికార్డు స్థాయిలో 97.54 శాతం పింఛన్లు అందించామన్నారు. వృద్ధు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారుల ఆర్థిక భద్రత తమ బాధ్యత అని పేర్కొన్నారు. పెరిగిన మిగతా.. 2లో

# ఆలయాల్లో 'అన్యమత' అర్చన

- ఇప్పటివరకూ డిక్లరేషన్ ఇవ్వని ఆలయ ఉద్యోగులు
- డిక్లరేషన్‌పై నాటి సీఎస్ ఎల్వీ ఉత్తర్వులు
- ఆలయ ఉద్యోగులు డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనంటూ ఆదేశాలు
- అన్యమతస్థులు ఉంటే ఇతర శాఖలకు వెళ్లాలని సూచన
- ఎల్వీ ఆదేశాలతో 'చర్చి'లో కలవరం
- ఆ తర్వాతనే ఎల్వీ కుర్చీకి ఎసరు
- టీటీడీలోనే అన్యమత ఉద్యోగులు అధికం
- మినిస్టీరియల్ స్టాఫ్, ఇంజనీరింగ్ ఉద్యోగుల్లో వారే ఎక్కువ
- శ్రీశైలం, సింహాచలం ఆలయాలకూ అన్యమత సెగ
- కూటమి రాకతోనయినా 'ఫైలు' కదులుతుందా?
- అధికారం రాగానే పాత డిమాండ్లను మరిచిన బీజేపీ
- నాడు ఆలయాల్లో అన్యమతస్తులను ఏరివేయాలని డిమాండ్
- ఇప్పుడు వ్యూహాత్మక మౌనవ్రతం



(మార్తి సుబ్రహ్మణ్యం)

పాలకులు మారినా.. పార్టీలు మారినా... ఆంధ్రప్రదేశ్ ఆలయాల్లో అన్యమత అర్చనలు మాత్రం విజయవంతంగా కొనసాగుతున్నాయి. గత ఐదేళ్ల జగన్ జమానాలో విశృంఖలంగా సాగిన అన్యమత నియామకాల నుంచి ఆలయ పరిసరాల్లో షాపుల కేటాయింపుల వరకూ అన్యమతస్తులదే అగ్రభాగం. ఆలయాల్లో అన్యమత ఉద్యోగులను ఇతర శాఖలకు పంపించాలన్న ప్రతిపాదన.. ప్రతి ఆలయ ఉద్యోగి తాను హిందువునేనన్న డిక్లరేషన్.. రెండూ కొండెక్కాయి. దానిని అమలు చేయాలని రెండునెలల క్రితం వరకూ గళమెత్తిన బీజేపీ ఇప్పుడు అధికార భాగస్వామి కావడంతో తన



డిమాండును జమ్మిచెట్టెక్కించింది.

టీటీడీ సహా ఏపీలోని పెద్ద దేవాలయాల్లో, అన్యమత ఉద్యోగులను గుర్తించేందుకు పాలకులు వణికిపోతున్నారు. ఆలయాల్లో అర్చకులు మినహా, మిగిలిన అన్ని విభాగాల్లోనూ అన్యమత ఉద్యోగులు దశాబ్దాల నుంచి తిష్టవేసుకున్నారు. వారిని కదిలించేందుకు ఏ ప్రభుత్వం సాహసించని ఫలితంగా, కొత్తగా మరికొందరు అన్యమతస్తులు ఉద్యోగాల్లో చేరిపోతున్నారు. ప్రస్తుతం అలాంటి వారి సంఖ్య వందల్లోనే ఉంటుందన్నది ఒక అంచనా.


పేరుకు వీరంతా దళితులే అయినప్పటికీ, క్రైస్తవ మతంలో మారిన వారి సంఖ్యనే ఎక్కువ. వీరిలో చాలా మంది ఆలయాల్లో ఉద్యోగాలు చేసుకుంటూనే, ప్రతి ఆదివారం చర్చిల్లో ప్రార్థనలకు వెళుతున్నారన్న ఫిర్యాదులున్నాయి. వీరి కుటుంబాల్లో శుభ-అశుభకార్యాలన్నీ క్రైస్తవమత సంప్రదాయాల్లోనే జరుగుతుండటం విశేషం. వాటికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే.

అయితే చాలామంది మతం మారిన దళిత ఉద్యోగులు ఆలయ ఈఓలుగా సైతం కొనసాగుతున్న వైచిత్రి. ఒక్క టీటీడీలోనే సుమారు 70 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో కొనసాగుతుండటం విశేషం. శ్రీశైలం, సింహాచలం వంటి పెద్ద ఆలయాల్లోనూ అన్యమత ఉద్యోగులు మిగతా.. 2లో



# రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్

- నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుతో పాటు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలి
- సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యతనివ్వాలి
- విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,మహానాడు:** రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మెరుగు పరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించా లన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, లోటును భర్తీ చేసేందుకు ఇతర గ్రిడ్ల నుండి కొనుగోలు చేస్తున్న విద్యుత్‌కు అవుతున్న వ్యయం తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.

అదే విధంగా థర్మల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు, త్వరలో అందుబాటు లోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీ క్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవర్ మిగతా.. 2లో

## ప్రైవేటు పాఠశాలల్లో మీకంటే..
# గొప్ప టీచర్లున్నారా?

- ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణం
- టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు
- హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు
- ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా
- ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ భవిష్యత్ ఎక్కడుంది అని ఈ క్షణం నన్ను అడిగితే... వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో మిగతా.. 2లో



## అమరావతి రైతులకు ఇచ్చే కౌలు, పింఛన్లు మరో ఐదేళ్లపాటు
# పొడిగింపు

- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**అమరావతి, ఆగస్టు 2,మహానాడు:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎకరానికి ఇస్తున్న వార్షిక కౌలును, రైతు కూలీలకు ఇచ్చే పింఛన్లను మరో ఐదేళ్లపాటు పొడిగించేలా సీఆర్డీఏ



# అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి

- అవయవ దానంతో ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపవచ్చు
- అవయవ దానంతో మరొక వ్యక్తికి పునః జన్మనివ్వచ్చు
- ఏటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల మరణిస్తున్నారు
- జాతీయ స్థాయిలో సైతం అవయవదానం రిజిస్ట్రేషన్లు ఉన్నాయి.
- అవయవదానం చేసిన వారి అంత్యక్రియలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీరవందనం చేసేలా చర్యలు.
- అవయవదానం చేసిన వారి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటాము
- అవయవ దానానికి సమ్మతి తెలిపిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్

**విజయవాడ,మహానాడు:** అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి, జీవన్ దాన్‌తో మరొక వ్యక్తికీ పునః జన్మనివ్వవచ్చునని మిగతా.. 2లో



## రేవంత్ రెడ్డి మగాడైతే
# సిటి సెంట్రల్ లైబ్రరీకి రావాలి

- దమ్ముంటే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు అశోక్ నగర్‌కు రావాలి
- రేవంత్ రెడ్డి ఒక శాడిస్ట్
- రాహుల్ గాంధీ .. నువ్వు ప్రామిస్ చేసిన 2 లక్షల ఉద్యోగాలేవీ ?
- కాంగ్రెస్ వాళ్లను ఎక్కడికక్కడ కొట్టాలి
- జాబ్ క్యాలెండర్ పేరుతో ఒక్క ఉద్యోగాన్ని కూడా క్యాలెండర్ ప్రభుత్వం ప్రకటించకపోవటంపై బీఆర్ఎస్ ఆగ్రహం
- గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,మహానాడు:** స్వయంగా రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వచ్చి మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలంటూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. 9 నెలల కిందట ఉద్యోగాల పేరుతో ఎంత డ్రామా చేశారో మీరు చూశారు. కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదన్నట్లుగా తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలంటూ పత్రికల్లో ఊదరగొట్టే విధంగా అక్రమ సంపాదనతో ప్రకటనలు ఇచ్చారు. రాహుల్ గాంధీ నేను మిగతా.. 12లో

## హైదరాబాద్‌లో ఇక అర్ధరాత్రి వరకూ షాపులు


- ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త



**హైదరాబాద్, మహానాడు:** హైదరాబాద్‌లో రాత్రివేళలో హోటళ్ల సమయంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్ధరాత్రి 1 గంట వరకు, మద్యం షాపులు తప్ప మిగతా ఏ వ్యాపారమైనా నడిపించుకోవచ్చని తెలిపారు. వైన్ షాపులకు మిగతా.. 2లో



ఏపీ మెట్రోరైలు ఎండీగా రామకృష్ణారెడ్డి
3లో




ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ అక్రమాలపై సీఐడీ విచారణ
3లో




ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక
4లో



50 రోజుల్లో 10వేలకు పైగా గ్రీవెన్స్‌కు అర్జీలు
5లో



వర్గీకరణ ఉద్యమానికి ప్రాణ వాయువు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి
6లో



ఫలించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కృషి
9లో



హెూంగార్డు కాదు.. సైకో
9లో



ఆపరేషన్ వికటించి మహిళ మృతి
3లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం, 03, ఆగస్టు 2024

## అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో జాతీయ అవయవదాన వారోత్సవాల్లో భాగంగా అవయవదానంపై అవగాహన సదస్సు ను విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని, అవయవదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శరీరం శాశ్వతం కాదని, ఎప్పటికైనా మట్టిలో కలిసిపోతుందని, అదే అవయవదానం చేస్తే ఒక్కొక్కరు 8 మందికి ప్రాణదానం చేయవచ్చన్నారు.

దేశంలో కొన్ని మతాచారాలు ప్రకారం అవయవదానం చేస్తే జీవుడు దైవంలో ఐక్యం అవ్వడనుకుంటున్నారని, కాని సాటి మనిషి ప్రాణం నిలబెడితే ఆ దైవం కూడా వారి వెంట ఉంటాడని గుర్తు చేశారు. తీసుకోవడానికి లేని ఇబ్బంది ఇవ్వడానికి ఎందుకు అడ్డం వస్తుందని ప్రశ్నంచారు. సమాజం కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తులను ఇప్పటికీ మనం గుర్తుచేసుకుంటున్నామన్నారు. వారి బాటలోనే మనం నడవాలని నలుగురికి సాయపడాలని మంత్రి సత్యకుమార్ సూచించారు.

మన రాష్ట్రంలో ఇప్పటివరకు 260 మంది అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారని, వారికి అభినందనలు తెలుపుతూ ఈ సంఖ్య మరింత పెరిగితే మరో వ్యక్తికీ జన్మ ప్రసాదించినవారిమవుతామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రంలో 90 వేల మంది అవయవదానం దాతల కోసం ఎదురుచూస్తున్నారని, ఏటా ఐదు లక్షల మంది అవయవాలు చెడిపోవడం వల్ల ప్రాణాలు కొల్పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయిలో చాల స్వల్పంగా అవయవదాన రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, దేశ నిష్పత్తి 0.9 ఉండగా రాష్ట్రం నిష్పత్తి 0.3 ఉందని గుర్తుచేశారు. కిడ్నీ మార్పిడి కోసం 2600 మందికి పైగా ఎదురుచూస్తున్నారని, డయాలసిస్ సెంటర్ల కోసం పెద్ద సంఖ్యలో అభ్యర్థిస్తున్నారన్నారు.

యాక్సిడెంట్ లలో, సాధారణంగా బ్రెయిన్ డెడ్ అయిన వారి అవయవాలను దానం చేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ ఐదేళ్లలో 913 మంది అవయవాలు ట్రాన్స్ ప్లాంటేషన్ చేశామని, ఈ ఏడాది ఇప్పటి వరకు 128 మందికి అవయవాలు మార్చగలిగామని, ఈ ఏడాది లక్ష్యం 200 గా నిర్ణయించుకున్నామని, దాతలు ముందుకు వస్తే ఇంకా ఎక్కువ సంఖ్యలో అవయవాలు అవసరమైన వారికి అందించి వారి ప్రాణాలను కాపాడతామన్నారు.

జీవన్ దాన్‌కు వయస్సుతో సంబంధం లేదని, ఆరోగ్యంగా ఉంటేచాలన్నారు. అవయవదానం చేసేలా దాతలకు అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు, అధికారులు, వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఎన్జీవో సంస్థలు, వైద్యశాలలు తమ పరిధిలో కూడా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబులు విజన్ ఉన్న నాయకులని వారి సహకారంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడతామని తెలిపారు.

ఇప్పటివరకు అవయవదానం చేసిన వారి అంత్య క్రియల్లో వైద్యులు, వాలంటీర్లు పాల్గొని వీరవందనం సమర్పిస్తున్నారన్నారు. ఇకపై వారితో పాటు ఆ జిల్లా కలెక్టర్, ఎస్పీ పాల్గొని వీరవందనం సమర్పించేలా సీఎంతో మాట్లాడతానని అన్నారు. అలాగే అవయవదానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రంతో పాటు ఆర్థిక సాయం కూడా అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జాతీయ అవయవదానం దినోత్సవం సందర్భంగా ఈ నెల 3న కేంద్రం అందించే అవార్డుకు మన రాష్ట్రం ఎంపికైందని ఇది సంతోషకరమైన విషయమన్నారు. రాజకీయ పార్టీలు సైతం తమ వంతుగా సభ్యత్వాలు స్వీకరించే సమయంలో వారి కార్యకర్తలకు అవయవదానంపై అవగాహన కల్పించి, వారి చేత ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. వేదిక సాక్షిగా మంత్రి తాను అవయవదానానికి సమ్మతి తెలిపారు. అందుకు అవసరమైన ప్రొసీజర్‌ను వేదికపైనే అప్పటికప్పుడు పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు.

## ప్రైవేటు పాఠశాలల్లో మీకంటే..గొప్ప టీచర్లున్నారా?

(మొదటిపేజీ తరువాయి..)

ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతా. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు వారి భవిష్యత్ ను మీ చేతుల్లో పెట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర కాదనలేనిది.

రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నాం. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్యలాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందనుకున్నాం. కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశాం.

గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశాం. ఈ బడ్జెట్ లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26 లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు. 10వేల ప్రయివేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

ప్రైవేటు పాఠశాలలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌళిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు.

ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తారీఖునే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం. తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం.

టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకుపైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం.

అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలి. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చెర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్‌యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలి.

## రైతులకు పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్

(మొదటిపేజీ తరువాయి..)

పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వీ రాజమౌళి, ఏపీ జెన్.కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జేఎండీ కీర్తి, ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపిఎంజి ప్రతినిధి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 97 శాతం పింఛన్ల పంపిణీ సంతృప్తినిచ్చింది

(మొదటిపేజీ తరువాయి..)

పింఛను ఆ పేదల జీవితాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు అందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటినే జీతాలు

ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రభుత్వంలో భాగం అని ఆయన అన్నారు. ప్రజలకు ఏ మంచి చెయ్యాలన్నా వారే కీలకం అని అలాంటి వర్గానికి కూడా 1వ తేదీనే జీతాలు అందజేశామని తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అనేక సమస్యలు ఉన్నా రూ.5,300 కోట్లు విడుదల చేసి వారికి దక్కాల్సిన జీతం ఒకటో తేదీనే చెల్లించాం అని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు, అధి కారుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. కలిసి కష్టపడదాం... రాష్ట్ర భవిష్యత్తును మారుద్దాం అని పిలుపునిచ్చారు.

## అమరావతి రైతులకు ఇచ్చే కౌలు, పింఛన్లు

# మరో ఐదేళ్లపాటు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి..)

సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణానికి సంబందించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో సీఆర్డీఏలో పనిచేసేందుకు 778 మంది ఉద్యోగులను నియమించడం జరిగిందని, ప్రస్తుతం వారిలో 249 మంది మాత్రమే ఉన్నారని, ఇప్పుడు మిగిలిన వారిని కూడా తీసుకునేందుకు అనుమతించడం జరిగిందన్నారు.



సీఆర్డీఏలో గతంలో 47 మంది కన్సల్టెంట్లు ఉండే వారని, వారిలో 15 కన్సల్టెన్సీల పనులు పూర్తి కావడంతో మిగిలిన 32 మంది కన్సల్టెంట్లను ఇప్పుడు తీసుకోవడానికి అథార్టీ నిర్ణయించిందన్నారు. గతంలో తమ ప్రభుత్వం 8,352.69 చదరపు కిలో మీటర్ల పరిధిలో సీఆర్డీఏ ఉండేలా నిర్ణయించడం జరిగిందని, ఆ పరిధిని గత ప్రభుత్వం 6993.24 చదరపు కిలో మీటర్లకు కుదించిందన్నారు. అయితే పాత విధానం మేరకు ఆ పరిధి ఉండాలని అథార్టీలో నిర్ణయించడం జరిగిందన్నారు.

సీర్డీఏ నుండి ఎక్కువ భాగం తీసేసి పల్నాడు, బాపట్ల అథారిటీలు చేయడం జరిగిందని, అయితే ఆ అథారిటీలు ఉంటాయని, వాటిలోని సీఆర్డీఏ భాగాన్ని వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో కోర్ క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్ల ఉండేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించడం జరిగిందన్నారు. అయితే ఇందులో 54 చదరపు కిలోమీటర్లు గల నాలుగు గ్రామాలను మంగళగిరి మున్సిఫల్ కార్పొరేషన్‌లో కలపడం జరిగిందన్నారు.

ఈ 54 చదరపు కిలోమీటర్లను తిరిగి కోర్ క్యాపిటల్ సిటీలో కలుపుతూ మొత్తం 217 చదరపు కిలోమీటర్ల పరిధిగా కోర్ క్యాపిటల్ సిటీని నిర్ణయించడమైందన్నారు. సీడ్ క్యాపిటల్ నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయంతీసుకున్నట్లు తెలిపారు.

గతంలో తమ ప్రభుత్వం సెంట్రల్ డివైడర్తో నాలుగు లేన్ల కరకట్ట రోడ్ నిర్మాణాన్ని ప్రతిపాదిస్తే, గత ప్రభుత్వం ఆ రోడ్డును రెండు లేన్లకు కుదించిందన్నారు. గతంలో నిర్ణయించినట్లుగానే కరకట్ట రోడ్డును నాలుగు లేన్ల నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టేందుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాపిటల్ సిటీ ఎంత వరకు ఉంటే, అంత వరకు కరకట్ట రోడ్ నిర్మాణం ఉంటుందన్నారు.

217 చదరపు కిలోమీటర్ల కోర్ క్యాపిటల్ సిటీలో తూర్పు నుండి పడమరకి ఒక రహదారి గ్రిడ్ ను ఏర్పాటు చేసి దాన్ని జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే ఆ రహదారి గ్రిడ్ కు అనుసందానంగా ప్రతి కిలో మీటర్ కు ఉండే రోడ్లలో ఈ-5,11,13,15 రోడ్లను కూడా జాతీయ రహదారికి అనుసందానం చేయాలనే నిర్ణయాన్ని నేడు తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్లు, వెస్ట్రన్ బైపాస్ రోడ్డు వస్తున్నాయని, ఇప్పటికే చేపట్టిన ఈస్ట్రన్ బైపాస్ రోడ్డు త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. వీటన్నింటినీ అనుసందానం చేస్తూ కృష్ణా నదిపై ఆరు ఐకాన్ బ్రిడ్జిలు వస్తున్నాయని తెలిపారు.

రాజధానిలో భూములు కేటాయించిన సంస్థలకు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకే మరో రెండేళ్ల పాటు గడువు పొడిగించడం జరిగిందన్నారు. అమరావతి ప్రాంతంలో దాదాపు 130 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని, ప్రస్తుతం వారి పరిస్థితి ఏమిటని తెలుసుకునేందుకు సీఆర్డీఏ కమిషనర్ ఇప్పటికే వారితో చర్చలు జరపడం జరిగిందన్నారు. త్వరలో తాము కూడా భూములు తీసుకున్న సంస్థలతో సంప్రదింపులు జరపనున్నట్లు మంత్రి తెలిపారు.

బిట్స్ పిలానీ వంటి సంస్థలను కూడా రాజధాని ప్రాంతానికి తీసుకు వచ్చేలా ప్రయత్నించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలను కూడా రాజధాని ప్రాంతంలో నిర్మించేలా చూడాలని రాష్ట్ర ఎంపీలు అందరికి సంస్థల వారీగా బాధ్యలను అప్పగించడం జరిగిందన్నారు. ఆర్-5 జోన్ విషయం కోర్టు పరిధిలో ఉన్న నేపథ్యంలో లీగల్ గా స్టడీ చేయమని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు. అమరావతి పరిధిలో నవ నగరాలు కూడా ఉంటాయని తెలిపారు. హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును కూడా తిరిగి ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అమరావతిలో నిలిచిన కట్టడాల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు హైద్రాబాదు, చెన్నై ఐ.ఐ.టి. నిపుణులకు అప్పగించడం జరిగిందన్నారు. నేడు హైద్రాబాదు ఐ.ఐ.టి. నిపుణులు అమరావతిలో పర్యటించి అధికారులు, ఎమ్ఎల్యేలు, ఎమ్ఎల్సీ, ఎన్జీవోలు, నాలుగో తరగతి నివాస సముదాయాల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. బహుశా శనివారం నాడు చెన్నై ఐ.ఐ.టి. నిపుణుల అమరావతిలో పర్యటించి అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల నిర్మాణాల సామర్థ్యాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు. నిపుణుల బృందాల నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

## హైదరాబాద్‌లో ఇక అర్ధరాత్రి వరకూ షాపులు



(మొదటిపేజీ తరువాయి..)

ఈ అవకాశం ఇస్తే విచ్చలవిడిగా తాగే అవకాశం ఉందని, అందుకే దాన్ని మినహాయిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా రా. 11 గంటలకే రెస్టారెంట్లు, హొటళ్లు మూసివేయడంతో ఇబ్బంది అవుతోందని పలువురు సీఎం దృష్టికి తేవడంతో రేవంత్ ఈ ప్రకటన చేశారు.

## ఆలయాల్లో 'అన్యమత' అర్చన




(మొదటిపేజీ తరువాయి..)

దశాబ్దాల నుంచి తిష్టవేసినా, వారిని కదిలించే సాహసం ఏ ప్రభుత్వం చేయకపోవడం ప్రస్తావనార్హం. పెద్ద ఆలయాల ప్రాంగాణాల్లో ఉన్న షాపులను సైతం ఇతర మతాల వారికి కేటాయించడం మరో వింత.

ఆలయాల్లో కొనసాగుతున్న ఈ అపచారాన్ని గ్రహించిన నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పనిచేసే ఉద్యోగులు.. తామంతా హిందువులమేనని, హిందు సంప్రదాయాలు పాటిస్తున్నా మని, మతం మారలేదంటూ సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని ఎల్వీ ఆదేశాలు జారీ చేశారు.

అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈఓగా ఉన్నప్పుడు, ఎల్వీ టీటీడీలో అన్యమత ఉద్యోగుల అంశాన్ని ప్రస్తావించారు. ఆ మేరకు టీటీడీలో ఎంతమంది అన్యమత ఉద్యోగులున్నారన్న దానిపై ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. శ్రీశైలం, సింహాచలం ఈఓలకూ అలాంటి ఆదేశాలు జారీ చేశారు.

అదే సమయంలో ఆర్టీసీ బస్ టికెట్ల వెనుక, క్రైస్తవ మతప్రచారానికి సంబంధించిన సూక్తులు వివాదానికి దారితీసింది. దానిపై ఆగ్రహించిన నాటి సీఎస్ ఎల్వీ విచారణకు ఆదేశించి, నివేదిక ఇవ్వాలన్నారు. ఫలితంగా తిరుపతి డిపో ఆర్టీసీ అధికారిని సస్పెండ్ చేయాల్సి వచ్చింది.



ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎల్వీ.. నిబంధనల ప్రకారం హిందూ ఆలయాల్లో ఇతర మతాల వారు పనిచేయాడానికి అనర్హులని స్పష్టం చేశారు. మతం మారేందుకు స్వేచ్ఛ ఉన్నప్పటికీ, ఆ మతం వారు హిందూ దేవాలయాల్లో పనిచేసేందుకు మాత్రం అర్హులు కారన్నారు. ఇది కేవలం హిందువులకే పరిమితమైన వ్యవస్థ కాబట్టి, హిందూమతంపై నమ్మకం లేని వారు, ఇతర మత విశ్వాసాలు పాటించే వారు ఇతర శాఖలకు వెళ్లిపోయేందుకు వెసులుబాటు కల్పిస్తామని ప్రకటించారు.

ఇదంతా జరిగిన సమయంలో నాటి సీఎం జగన్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన వచ్చిన తర్వాత.. ఆలయాలకు సంబంధించి, తాను తీసుకున్న నిర్ణయాన్ని ఎల్వీ సీఎం జగన్‌కు వివరించారు. దానితో ఆయన సరే అన్నా అన్నారట. అయితే ఆ తర్వాతే కథ అడ్డం తిరిగింది.

ఎల్వీ ఆదేశాలతో కలవరపడ్డ మతం మారిన క్రైస్తవ ఉద్యోగులు, చర్చిని ఆశ్రయించారు. దానితో రంగంలోకి దిగిన చర్చి.. జగన్ కుటుంబపెద్ద అయిన ఒక మహిళను రంగంలోకి దింపింది. కొద్దికాలానికే ఎల్వీని అవమానకర రీతిలో, అప్రాధాన్యమైన చోట బదిలీ అయ్యారు. దానితో సెలవుపై వెళ్లిన సీఎస్.. అటుంచి టే పదవీవిరమణ చేయాల్సి వచ్చింది.

ఈ పరిణమాలతో.. ఆలయాల్లో అన్యమత ఉద్యోగుల గుర్తింపు-ఏరివేత ప్రకియ విజయవంతంగా నిలిచిపోయింది.


ఆ సమయంలో ఆలయాల్లో అన్యమత ఉద్యోగుల అంశంపై బీజేపీ నానా రచ్చ చేసింది. వారిని అక్కడి నుంచి తప్పించాలని డిమాండ్ చేసింది. జగన్ హిందుత్వాన్ని క్రైస్తవీకరణ చేస్తున్నారని, హిందూ ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అన్యమత ప్రచారం వెనుక, జగన్ ప్రోత్సాహం ఉందని బీజేపీ ఆరోపించింది. రాష్ట్రంలో శరవేగంగా జరుగుతున్న మతమార్పిళ్ల వెనక జగన్ ఉన్నారని ఆరోపించింది.

ప్రకాశం జిల్లాలో అయితే నాటి మంత్రి ఆదిమూలం సురేష్ అండతో.. కొండలపై వెలసిన శిలువలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ కూల్చివేసిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. ప్రకాశం జిల్లాలో విస్తృతంగా జరిగిన మతమార్పిళ్లను అడ్డుకున్న బీజేపీ నేత శ్రీనివాస్ పై పోలీసులు లెక్కలేనన్ని కేసులు పెట్టారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో హిందుత్వ చైతన్యం ఎక్కువగా ఉండటానికి కారణం, అక్కడ మత మార్పిళ్ల ప్రభావమేనని బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు.

ఇప్పుడు బీజేపీ కూటమి ప్రభుత్వంలో భాగస్వామి కావడంతో, ఆలయాల్లో అన్యమత ఉద్యోగుల అంశాన్ని జమ్మిచెట్టుపైకెక్కించింది. నాటి సీఎస్ ఎల్వీ ఆదేశాలు అమలు చేసేందుకు అవకాశం-అధికారం ఉన్నప్పటికీ, బీజేపీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం.. ఆ పార్టీని నడిపిస్తున్న ఆరెస్సెస్ కూడా మౌనవ్రతం పాటించడమే ఆశ్చర్యం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం, 03, ఆగస్టు 2024

# ఏపీ మెట్రోరైలు ఎండీగా రామకృష్ణారెడ్డి



**అమరావతి,మహానాడు:**

ఏపీ మెట్రోరైలు కార్పోరేషన్ ఎండీగా ఎన్.పీ.రామకృష్ణా రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో విశేషమైన అనుభవం ఉన్న రామకృష్ణారెడ్డిని మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్ల పాటు ఆయన పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మూడేళ్ల పాటు ఆయన ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తారని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో విశేషమైన అనుభవం ఉన్న ఆయన్ను మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీగా నియమిస్తున్నట్లు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలోనూ ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీగా రామకృష్ణా రెడ్డి పని చేశారు. ప్రస్తుత ఎండీ జయ మన్మథరావును రిలీవ్ చేస్తూ అనిల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు ఇచ్చారు.

విశాఖ నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజా రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు మెట్రో రైలు ప్రాజెక్టును పట్టాలెక్కించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత డిజైన్లలో అధికారులు కొన్ని మార్పులు చేయనున్నారు. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్మించే పైవంతెనలకు అనుసంధానంగా మెట్రో డిజైన్లు ఉండేలా చర్యలు తీసుకోనున్నారు.

ఈ మేరకు ఎన్హెచ్ఏఐతో సమన్వయం చేసుకుని ముందు కెళ్లేందుకు వీలుగా ప్రణాళిక రచిస్తున్నారు. మెట్రోకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలోనూ కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన అనంతరం ఈ ప్రాజెక్టులో కదలిక వచ్చింది.

విశాఖలో గత దసరా నాడు మెట్రో రైలు కార్యాలయం ప్రారంభించినా ఇప్పటివరకు అతీగతీ లేదు. పరిస్థితి ఇలా ఉంటే విశాఖను ఉద్ధరించేస్తామంటూ అక్కడికే మకాం మారుస్తున్నట్లు సీఎం స్వయంగా ప్రకటించారు. అందుకోసం రుషికొండను బోడిగుండు చేసి వందల కోట్లు ఖర్చుచేసి నిర్మాణాలు సైతం చేశారు. కానీ విశాఖ మెట్రో కోసం ఒక్క అడుగూ వేయలేదు.

విజయవాడ, విశాఖల్లో మెట్రో రైళ్ల ఏర్పాటుపై విభజన చట్టంలో చెప్పినా వైఎస్సార్సీపీ సర్కార్ పట్టించుకోవడం లేదు. 46.42 కిలోమీటర్ల మొదటి దశను 2020–24 మధ్య, 77.31 కిలోమీటర్ల రెండో దశను 2023–28 మధ్య, 16.40 కిలోమీటర్ల మూడో దశను 2027–29కి పూర్తి చేస్తామని మూడున్నరేళ్ల క్రితం మంత్రి బొత్స చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటికీ ఎలాంటి కదలికా లేదు.

# జగన్ను కలవడానికి వస్తే అవమానిస్తారా?

- ఓడినా బుద్ధి మారలేదని కార్యకర్తల ఆగ్రహం

**మంగళగిరి,మహానాడు:**

**సమస్యలు ఉంటే తీరుస్తామని వైఎస్సార్సీపీ నేతలు మాతో చెప్పారు. మేము కూడా మా సమస్యలు తీరుతాయని జగన్ ఇంటి వద్దకు వచ్చాము. ఎలాగైనా జగన్ను కలిసే వెళ్లామనుకున్నాం. కానీ సెక్యురిటీ నన్ను కొట్టారు. కొట్టి బయటకు గెంటేశారు..**

**-వైఎస్సార్సీపీ కార్యకర్త**

మాజీ సీఎం జగన్ని కలిసేందుకు వెళ్లిన ఆ పార్టీ కార్యకర్తలకు చేదు అనుభవం ఎదురైంది. సమస్యలతో వచ్చిన వారికి ఆర్థిక సాయం అందిస్తారని వైఎస్సార్సీపీ నాయకులు ప్రచారం చేశారు. దీన్ని నమ్మి కార్యకర్తలు జగన్ను కలవడానికి పెద్ద ఎత్తున తాడేపల్లిలోని జగన్ నివాసానికి తరలివచ్చారు. కానీ అక్కడ జగన్ భద్రతా సిబ్బంది కార్యకర్తలను బయటకు నెట్టేశారు.

అధికారంలో ఉండగా ఐదేళ్ల పాటు వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలను, జనాన్ని తాడేపల్లి ప్యాలెస్ గేటు కూడా దాటనివ్వకుండా పక్కన పెట్టిన వైఎస్ జగన్ ఎన్నికల్లో ఘోర ఫరాభవం పాలై, అధికారం పోగానే మెట్టు దిగారు.

ఐదేళ్లలో ఏనాడూ వైకాపా శ్రేణులు, ప్రజలను తాడేపల్లి ప్యాలెస్ లోకి రానివ్వని మాజీ సీఎం జగన్ ఇప్పుడు వారిని ఆహ్వానిస్తూ కలిసేందుకు అవకాశమిచ్చారు. కార్యకర్తలు, జనం కోసం జగన్ బంగ్లా తలుపులు తెరవడంతో పలువురు వైకాపా శ్రేణులు, ప్రజలు జగన్ను కలిసేందుకు క్యాంప్ ఆఫీస్కు వచ్చారు. ఈ క్రమంలో జగన్ నివాసం వద్ద తోపులాట జరిగింది.

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ని కలిసేందుకు వెళ్లిన ఆ పార్టీ కార్యకర్తలకు చేదు అనుభవం ఎదురైంది. సమస్యలతో వచ్చిన వారిని జగన్ స్వయంగా కలిసి ఆర్థిక సాయం అందిస్తారని వైఎస్సార్సీపీ నాయకులు ప్రచారం చేశారు. దీన్ని నమ్మి వివిధ జిల్లాల నుంచి కార్యకర్తలు జగన్ను కలవడానికి తాడేపల్లిలోని ఆయన నివాసానికి తరలివచ్చారు. గేటు బయట నుంచి 'రావాలి జగన్ రావాలి జగన్' అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో జగన్ వ్యక్తిగత సిబ్బంది ప్రవర్తన కార్యకర్తలకు అసహనం తెప్పించింది.

జగన్ సాయం చేస్తారని ఆశగా వచ్చిన ఓ కార్యకర్త సెల్ ఫోన్ని వ్యక్తిగత సిబ్బంది లాక్కుని విసిరేశారు. కార్యకర్తలను బయటకు నెట్టేశారు. ఐదేళ్లుగా ఎవరు వచ్చినా జగన్ని కలవనివ్వకుండా చేయడం వల్లే ఓడిపోయామంటూ కొంతమంది కార్యకర్తలు వ్యాఖ్యానించారు.

దీంతో వ్యక్తిగత సిబ్బంది, కార్యకర్తల మధ్య కొంత వాగ్వాదం జరిగింది. జగన్ ఇంటివద్ద తమకు ఎదురైన అనుభవంపై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చేయడం వల్లే ఎన్నికల్లో జగన్ ఓడిపోయారని కార్యకర్తలు మండిపడ్డారు. ఒడినా బుద్ధి మారలేదని ఆగ్రహంతో భద్రతా సిబ్బందిని తిట్టారు. అవమానించారంటూ కార్యకర్తలు



తాడేపల్లి ప్యాలెస్ నుంచి అసహనంతో వెళ్లిపోయారు.

అధికారంలో ఉన్న ఐదేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ దరిదాపుల్లోకీ రానివ్వకుండా, ప్యాలెస్ మెట్లు ఎక్కనివ్వని జగన్ ఇటీవల తన ప్యాలెస్లోకి కార్యకర్తలను నేతలను అనుమతిచ్చారు. ఆయనలో వచ్చిన ఈ మార్పు చూసి పలువురు పార్టీ కార్యక్రర్తలు, ప్రజలు ఆశ్చర్యపోయారు.

పార్టీ పుట్టినప్పటి నుంచీ జెండా మోసిన తమకు కనీస గౌరవం ఇవ్వలేదని, ఓడిపోగానే తాము గుర్తుకొచ్చామా అని కొందరు చర్చించుకుంటున్నారు. కనీసం తమ ప్రాంతాలకు వచ్చినపుడు కలుద్దామనుకున్నా పరదాలు కడుతుండటంతో జగన్ను కలిసే అవకాశం రాలేదని పరాభవంతో జగన్లో ఎట్టకేలకు మార్పు వచ్చినట్లుందని అనుకుంటున్నారు. ఈ సమయంలో జగన్ భద్రతా సిబ్బంది పార్టీ కార్యకర్తలు, అభిమానులపై జగన్ వ్యక్తిగత సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి

**అందుకు జగన్ కూడా బాధపడుతున్నారు : వైసీపీ**

జగన్ కలిసేందుకు తాడేపల్లి వచ్చిన కార్యకర్తలతో సెక్యూరిటీ దురుసుగా ప్రవర్తించిన వీడియో వైరల్ అయింది. ఈ విషయంలో వస్తున్న విమర్శలపై వైసీపీ స్పందించింది. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత సిబిఎన్ రెండేళ్ల పాటు అడ్రస్ లేరు. జగన్ ప్రజల మనిషి వేల సంఖ్యలో అభిమానులు వస్తుండడంతో కలవలేకపోతున్నారు. దీనికి ఆయన కూడా బాధపడుతున్నారు. కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించింది చంద్రబాబు పెట్టిన పోలీసులే' అని మండిపడింది.

## జాబ్ క్యాలెండర్ గురించి

# ముందే ప్రకటించాం..

- అమలు చేస్తున్నాం
- గత ప్రభుత్వంలో ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షలు వాయిదా
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన
- జాబ్ క్యాలెండర్పై శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,మహానాడు:**

నిరుద్యోగ యువతీ యువకుల ఆశలు నెరవేర్చేందుకు.. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ముందే చెప్పాం.. ఆ విధంగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాల ప్రకటనలు, రద్దు కావడం, వాయిదా వేయడం, ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల తేదీలు ఓవర్ లాప్ తో ఇబ్బందులు పడ్డారు.

గత ప్రభుత్వ పాలనలో గ్రూప్ వన్ పరీక్ష రెండుసార్లు రద్దు అయింది. 20 23 మార్చ్ 17న పేపర్ లీక్, 20 24 ఫిబ్రవరి 19న అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోకపోవడంతో హైకోర్టు తీర్పు మూలంగా రద్దు అయ్యింది. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి యూపీఎస్సీ కమిషన్ చైర్మన్ ను సంప్రదించారు.

యూపీఎస్సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి అధ్యయనం చేయించారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ లో అదనంగా 60 పోస్టులు జోడించి 563 ఖాళీల కోసం కొత్తగా నోటిఫికేషన్



జారీ చేశాం. ఫలితాలు ప్రకటించాం. ఈ ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల చేసాం. అధికారంలోకి రాగానే 32,410 మంది నిరుద్యోగ యువతకు నియామక ఉత్తర్వులు జారీ చేశాం.

అదనంగా 13,5 05 ఉద్యోగాల నియామకం చివరి దశకు చేరుకుంది. 11,022 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాము. గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల మధ్య తగిన సమయం లేకపోవడంతో నిరుద్యోగుల కోరిక మేరకు ఆగస్టు 7, 8 తేదీల్లో జరగాల్సిన గ్రూప్ 2 పరీక్షలు నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ కు వాయిదా వేశం. 1–8–24న జరిగిన క్యాబినెట్ సమావేశంలో జాబ్ క్యాలెండర్ గురించి చర్చించి ఆమోదించాం. 2024– 25 జాబ్ క్యాలెండర్ను సభ్యులందరికీ జారీ చేశాం.



## ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ

# అక్రమాలపై సీఐడీ విచారణ

- ప్రజలు ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం రాష్ట్రంలో కనిపించడానికి వీలు లేదు
- మద్యం రేట్లు విచ్చలవిడిగా పెంచి పేద వాడిని దోచుకున్న గత ప్రభుత్వ విధానానికి స్వస్తి
- సమగ్ర అధ్యయనం తర్వాత కొత్త ఎక్సైజ్ పాలసీ
- ఎక్సైజ్ శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

**అమరావతి,మహానాడు:**

ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై సీఐడీతో దర్యాప్తు జరిపిస్తామని సీఎం చంద్రబాబు నాయడు మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం తీసుకున్నకారణంగా గత 5 ఏళ్లలో జరిగిన లావాదేవీలపై అన్ని ఫైళ్లు సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే సీఐడీ విచారణకు ఎక్సైజ్ శాఖ అధికారులు పూర్తిగా సహకరించాలని ఆదేశించారు. ఊహించని స్థాయిలో 5 ఏళ్లలో మద్యంలో అక్రమాలు జరిగాయని, దీనిపై అన్ని లావాదేవీలు సీఐడీకి అందించాలన్నారు.

ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో చెప్పినట్లు నాణ్యత లేని మద్యం ఏపీలో లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. మద్యం సేవించేవారితో మాన్పించడం సాధ్యం కాకపోయినప్పటికీ, తీవ్ర అనారోగ్యానికి కారణమయ్యే నాణ్యత మద్యం లేకుండా చేస్తే కొంత వరకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు.

గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుందని అన్నారు. నాటి మద్యం ధరలు భరించలేక చాలా మంది గంజాయి, కల్తీ మద్యం, నాటుసారా తాగి ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నారని అన్నారు. ఇష్టారీతిన పెంచిన ధరలు పేదల జీవితాలను మరింత నాశనం చేశాయని, ఆ ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. తమకు వచ్చిన ఆదాయాన్నంతా పేదలు మద్యానికే ఖర్చు చేసే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.

దీనివల్ల వారి కుటుంబాల జీవన ప్రమాణాలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. రేట్లు పెంచి పేదవాడిని దోచుకున్న విధానానికి స్వస్తి పలకాల్సిందేనని స్పష్టం చేశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని సమగ్ర అధ్యయనం తరువాత కొత్త మద్యం విధానం రూపొందించాలని ఆదేశించారు. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

కొత్త మద్యం విధానంపై వచ్చే ప్రతిపాదనలపై కేబినెట్ లో చర్చిస్తామన్నారు. పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చూడాలని, గంజాయి విషయంలో కూడా ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. మద్యం విధానం ఆదాయం కోణంలో కాకుండా, అవకతవకలకు అవకాశం లేని విధంగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# కేంద్ర సాయంపై సభలో చర్చకు సిద్ధం

- పదేళ్లలో హైదరాబాద్కు కేంద్రం ఎంతో సాయం చేసింది
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**


తెలంగాణకు పదేళ్లలో రూ.9 లక్షల 26 వేలకోట్లుఇచ్చింది. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి రూ.26 వేల కోట్లు కేటాయించింది. ఇది పూర్తయితే అనేక పరిశ్రమలు వస్తాయి. ఆర్ఆర్ఆర్ తెలంగాణ గేమ్ చేంజర్ గా మారుతుంది. యూపీఏ హయాంలో తెలంగాణలో ఏడాదికి 17 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ల నిర్మాణం. ప్రధాని మోదీజీ హయాంలో రూ.32 వేల కోట్ల ఖర్చుతో 1,645 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ల నిర్మాణం జరుగుతోంది. హైదరాబాద్ మెట్రోకు రూ.1204 కోట్ల నిధులు కేంద్రం కేటాయించింది. హైదరాబాద్ లో బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి జరుగుతుంది. ఇది శంషాబాద్ విమానాశ్రాయంమాదిరిగా ఆధునీకరించబడుతోంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ఆధునిక వసతులతో సిద్ధమవుతోంది. రూ.221 కోట్ల వ్యయంతో శాటిలైట్ రైల్వే టెర్మినల్ అప్ గ్రేడ్ అవుతోంది.

లింగంపల్లి–ఘట్కేసర్ మధ్య ఎంఎంటీఎస్ ప్రారంభమైంది. రూ. 343 కోట్ల వ్యయంతో 22 కి.మీ. మేర విస్తరించిన లైన్ తోపాటు ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రధానిమోదీజీ ప్రారం



భించారు. రాష్ట్రంలో 15 కొత్త రైల్వే లైన్లు, మరో 15 అదనపు లైన్లు కలిపి మొత్తం 30 ప్రాజెక్టులకు రైల్వేశాఖ తుది సర్వే మంజూరు చేసింది. 564 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు రూ.12,408 కోట్ల వ్యయమవుతుందని కేంద్రం అంచనా వేసింది. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుతో వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి, చిట్యాల, షాద్నగర్, షాబాద్ అనుసంధానం అవుతాయి.

తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు గేమ్ చేంజర్గా మారుతుంది. ఇలా మొత్తం రూ.80 వేల కోట్లతో తెలంగాణలో వివిధ రైల్వే ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రణాళికల రూపకల్పన జరిగింది. ఇవిమొత్తం కార్యరూపందాల్చితే తెలంగాణ రూపురేఖలే మారిపోతాయి.





# ఆపరేషన్ వికటించి మహిళ మృతి

- వైద్యుల నిర్లక్ష్యం
- మొదటి ఆపరేషన్ ఫెయిల్
- మళ్ళీ రెండోసారి ఆపరేషన్ చేసిన వైనం

**వినుకొండ,మహానాడు:**

కడుపు నొప్పితో వచ్చిన మహిళకు కడుపులో గడ్డ తొలగించేందుకు గత నాలుగు రోజులు వినుకొండ పట్టణం లోని డాక్టర్ చిన్నపరెడ్డి హిస్పిటల్లో నాలుగు రోజులు క్రితం పెద్ద ఆపరేషన్ చేయగా ఆసుపత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆ మహిళ విపరీతమైన కడుపు నొప్పి రావటంతో వైద్యులు మహిళ భర్త, వారి బంధువులకు సమాచారం ఇవ్వకుండానే మరో మారు ఆపరేషన్ చేశారు.

ఐతే ఆపరేషన్ వికటించటంతో మహిళ ఆపస్మారక స్థితిలోకి వెళ్ళింది. దీంతో రోగి బంధువులు ఆందోళన చేయటంతో ఆసుపత్రి నుండి అత్యవసర వైద్యం కోసం నరసరావుపేట పేట కు తరలించారు. అయితే మహిళ ప్రాణాలు కోల్పోవటంతో రోగి బంధువులు ఆసుపత్రి వద్ద బైటాయించి ఆందోళన చేశారు.

మృతురాలు పల్నాడు జిల్లా, ఈపూరు మండలం ఉడిజర్ల తండా కు చెందిన వడితే పద్మభాయి (30). ఆమెకు భర్త పీలియా నాయక్, ఇరువురు మగ సంతానం ఉన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
4
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం, 03, ఆగస్టు 2024

## 'బీర్' బలుల దినోత్సవం

- 'బీర'కాయల సృష్టికర్త మహిళనేట
- 7 వేల ఏళ్ల క్రితమే 'బీరో'త్సాహం

(వెంకట్, న్యూఢిల్లీ)



చీర్స్ టూ ఎవ్రీవన్.. బీర్ అనేది ప్రపంచం లోని అత్యంత విస్తృతంగా సేవించే ఆల్కహాల్ డ్రింక్స్‌లో ఒకటి.. మరి ఈ బీరు పుట్టు పూర్వోత్తరాల గురించి మీకు తెలుసా? అసలు బీరుకు ఓ రంగును, రూపుని, రుచిని ఇచ్చింది, తెచ్చింది, అంతా మహిళలే నని మీకు తెలుసా? ఈ రోజు అంతర్జాతీయ బీర్ డే. సందర్భంగా బీరు పుట్టు పూర్వోత్తరాలు.. దాని చరిత్ర గురించి తెలుసు కుందాం.

సుమారు 7 వేల సంవత్సరాల క్రితం మెసోపోటామియా సంస్కృతిలో బీరు కల్చర్ ఆసక్తికరంగా ప్రారంభమైంది. అప్పట్లో ఆడవాళ్లు బలవర్ధకమైన ఆహారం.. అంటే ఇప్పుడు ఇమ్యూనిటీ ఫుడ్ అని అంటున్నామే దాని కోసం అంబలి కాచుకునే వారు.. అంబలి అంటే అందరూ కాచుకునేదే. కానీ, కొంతమంది మరీ డిఫరెంట్ గా కాస్తారు కదా!

అలా కొంత మంది ఆడవాళ్లు మాత్రం ధాన్యాలకు మూలికలను కూడా కలిపి వాటిని నీళ్లలో బాగా మరిగించి పానీయాలు తయారు చేసే వారు.. అలా మరిగించిన ఆ పానీయాలను నిల్వ చేసే వారు.. అవి పులిసిపోయి విచిత్రమైన వాసన, రుచి మారేది. అది తాగితే లైట్ గా మత్తుగా మధురంగా ఉండేది. అందుకే అప్పట్లో వాటిని మత్తు ద్రావణాలు అని అనే వారు.. ఆ మత్తు వారికి బాగుండేది. ఏదో లోకంలో విహరించినట్లుగా వింతగా.. సరదాగా ఉండేది. దాంతో, చాలా మంది వాటిని ఇంట్లోనే తయారు చేసుకోవడం మొదలు పెట్టారు.

ప్రపంచ వ్యాప్తంగా మంచి నీళ్లు, టీ, కాఫీ తర్వాత ఎక్కువ మంది బీరే తాగుతారు. జర్మనీకి చెందిన ఓ సన్యాసిని చొరువతో న్యూ లుక్.! అలా మధ్య యుగం నాటికి.. పులిసిన పానీయాల తయారీ, వాటి అమ్మకం బాగా పెరిగింది. ఉన్నత వర్గాల నుంచి కింది వర్గాల వరకూ అంతా వాటికి అలవాటు పడ్డారు. కానీ, పులిసిన ఆ పానీయాలు ఎక్కువ కాలం నిల్వ ఉండేవి కాదు. పాచి వాసన వచ్చేవి.

దీంతో, రకరకాల ప్రయోగాలకు తెర తీశారు. అలా పలు ప్రయోగాల్లో భాగంగా గంజాయి మొక్కలకు చెందిన హాప్స్ మొక్క పువ్వులను వేచి కాచే వారు. అవి ద్రావణాలను పాడు కాకుండా ఉంచడంతో పాటు మత్తు పాళ్లు కాస్త పెరిగాయి. అలా బీరు లోకి కిక్ మొదలైందన్న మాట.

జర్మనీకి చెందిన ఓ సన్యాసిని.. హిల్డెగార్డ్ ఆఫ్ బింగెన్ (హిల్డెగార్డ్) విప్లవాత్మక ధోరణితో ఆధునిక కాలంలో బీర్‌కు ఒక రూపం తీసుకొచ్చింది. అయితే బలవర్ధకమైన ఈ పులిసిన పానీయాలను, డొమెస్టిక్ నుంచి కమర్షియల్‌గా మార్చేయాలన్న ఆలోచన వచ్చింది మాత్రం మగవాళ్లకే నని.. ఆడవాళ్లు తెలివిగా గుర్తించిన సహజమైన కార్బొనేషన్‌ను పక్కనపెట్టేసి, బలవంతంగా పరిశ్రమల్లో కార్బొనేషన్‌ను ఎక్కించటం మొదలు పెట్టారు.

2007లో కాలిఫోర్నియా, శాంటా క్రూజ్‌కు చెందిన జెస్సే అవ్‌షాలోమోవ్న్ అనే తాగుబోతు, ఈ "బీర్ డే" పుట్టుకకు కారణం. అది ఓ మందు బాబు పుణ్యం అన్నమాట. 2012 దాకా ఆగష్టు 5నే "ఇంటర్నేషనల్ బీర్ డే" ను జరిపే వారు. అయితే, ఆ తర్వాత ఆగష్టు మొదటి శుక్రవారం రోజును "బీర్ డే" గా నిర్వహించు కోవాలని మందు బాబులకు పిలుపునిచ్చాడు జెస్సే. అలా పాశ్చాత్య సంస్కృతి నుంచి పుట్టిన ఈ రోజు. ఇప్పుడు దాదాపు 80కి పైగా దేశాల్లో జరుగుతోంది. ముఖ్యంగా 200 నగరాల్లో ఈ బీర్ వేడుకలను సెలబ్రేట్ చేసుకుంటున్నారు మందు బాబులు.. ఆ లిస్ట్‌లో మన భారత్ కూడా ఉంది.

## ఉమ్మడి విశాఖ జిల్లా
# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

- 13న నామినేషన్లకు తుది గడువు కాగా, 30వ తేదీన పోలింగ్
- ఎమ్మెల్సీ స్థానం పరిధిలో మొత్తం 841 ఓట్లు
- వంశీకృష్ణ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎన్నిక
- వైసీపీ అభ్యర్థిగా బొత్స
- కూటమి అభ్యర్థుల రేసులో దాడి, పీలా, గండి?

విశాఖపట్నం,మహానాడు:
ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ ఈ నెల 6న విడుదల కానుంది. అదేరోజు నుంచి ఆగస్టు 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మరుసటి రోజు 14న స్క్రూటినీ, ఆగస్టు 16న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా ఈసీ నిర్ణయించింది. ఉప ఎన్నిక పోలింగ్ ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది.

సెప్టెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. సెప్టెం బరు 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది. మొత్తం 841 ఓట్లు ఉండగా అందులో వైఎస్సార్‌సీపీ బలం 615 ఉంటే, టీడీపీ, జనసేన, బీజేపీలకు కలిపి మొత్తం 215 ఓట్లు ఉన్నాయి. మరో 11 స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం పరిధిలో విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు ఓటు హక్కు కలిగి ఉంటారు.

విశాఖపట్నం జీవీఎంసీలో కార్పొరేటర్లు, యలమంచిలి, నర్సీ పట్నం మున్సిపాలిటీల కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు ఓటు హక్కు వినియోగించుకుంటారు. గతంలో ఇక్కడనుంచి ఎమ్మెల్సీగా ఉన్న వంశీకృష్ణ యాదవ్ తాజాగా జరిగిన ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయితే ఇప్పటికే అన్ని పార్టీలు పోటీపై కసరత్తు మొదలుపెట్టాయి.

ఇప్పటికే సాధారణ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కైవసం చేసుకోవాలనుకుంటోంది. మరోవైపు సార్వత్రిక ఎన్నికలలో దారుణ ఓటమి చూసిన వైఎస్సార్‌సీపీ కూడా ఈ ఎమ్మెల్సీ స్థానానికి కైవసం చేసుకుని రాజకీయంగా ఉరట పొందాలని చూస్తోంది. వైఎస్సార్‌సీపీ నుంచి రాష్ట్ర మాజీ



మంత్రి, ఉత్తరాంధ్ర నాయకుడు బొత్స సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని వైకాపా పార్టీ దాదాపు ఖరారు చేసింది.

ఇక కూటమి వైపు నుంచి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణమూర్తి, భీమిలి టిడిపి ఇన్చార్జిగా ఉన్న కోరాడ రాజబాబులు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో 852 మంది ఓట్లు ఉండగా వాటిలో 129 కూటమి మద్దతుదారుల ఓట్లుగా ఉన్నాయి. మిగిలిన 723 మంది వైఎస్సార్‌సీపీకి మద్దతు ఓట్లు ఉన్నాయి.

సార్వత్రిక ఎన్నికల తర్వాత సుమారుగా మరో 150 మంది వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీకి మద్దతు పలికారు. అలా చూసుకున్నా సుమారుగా 300 ఓట్లు ప్రస్తుతం కూటమికి మద్దతుగా నిలుస్తున్నాయి.

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎక్కువ శాసన సభ స్థానాలు కూటమి అభ్యర్థులు గెలుచుకోవడంతో శాసనసభ్యులు, అలాగే పార్లమెంట్ సభ్యులు దృష్టి పెడితే స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల్లో గెలవడానికి అవకాశం ఉంటుందని కూటమి నేతల అంచనా వేస్తున్నారు.

## 2025 జూన్ నాటికి
# రామాయపట్నం పోర్టు పూర్తికి చర్యలు

- పోర్టు పనులపై ఉన్నతాధికారులు, కాంట్రాక్టర్లతో ఉమ్మడి సమీక్ష
- అలసత్వం వహిస్తే సహించేది లేదని కాంట్రాక్టర్లకు మంత్రి బీసీ హెచ్చరిక
- ప్రతినెల రివ్యూ...ఫలితం కనిపించాలని అధికారులు, కాంట్రాక్టర్లకు మంత్రి ఆదేశాలు

రామాయపట్నం,మహానాడు:
రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని ప్రారంభ సమయంలో అనుకున్న విధంగా 2025 జూన్ నాటికి పూర్తిచేసేలా సంబంధిత అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రామాయపట్నం పోర్టు నిర్మాణం పనులను మంత్రి శుక్రవారం పరిశీలించారు.

పోర్టు నిర్మాణ కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి ఉమ్మడి సమీక్ష నిర్వహించారు. పోర్టు నిర్మాణం పనులపై మంత్రులకు కాంట్రాక్టర్లు, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు చేసిన పనుల వివరాలను, చేయాల్సిన పనుల వివరాలను, పెండింగ్ పనులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రుల దృష్టికి అధికారులు తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ..ముఖ్యమంత్రి చంద్రబాబు రామాయపట్నం పోర్టు నిర్మాణాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్న విషయాన్ని అధికారులకు వివరించారు. పోర్టు నిర్మాణంలో నెలకొన్న వివిధ అడ్డంకులు, సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇప్పటి వరకు జరిగిన పనులు ఒక ఎత్తు అయితే...రానున్న కాలంలో ప్రతినెల నిర్మాణ పనులపై తప్పనిసరిగా రివ్యూ చేస్తానని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హెచ్చరించారు.

పని విధానంలో ప్రోగ్రెస్ కనిపించకపోతే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై తగు రీతిలో చర్యలు తప్పవని గుర్తు చేశారు. భూములకు సంబంధించిన పనలు సమస్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోర్టు పనులు శరవేగంగా పూర్తి కావాలని, దానికి అవసరమైన సహాయ, సహ కారాలు ప్రభుత్వం నుండి తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

సమీక్ష సమయంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశించారు. సమీక్ష అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు పోర్టు పనులను పరిశీలి ంచారు. పోర్టు పనులకు సంబంధించిన వివరాలపై మంత్రులకు అధికారులు, కాంట్రాక్టర్లు మ్యాప్ చూపించి వివరించారు. పనుల పరిశీలన అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు..

### పోర్టును త్వరగా పూర్తి చేసి తెలుగు ప్రజల కల నెరవేరుస్తాం: బీసీ జనార్ధన్ రెడ్డి

"రామాయపట్నం పోర్టు తెలుగు ప్రజల చిరకాల కోరిక. ప్రకాశం, నెల్లూరు జిల్లాల అభివృద్ధి, రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ పోర్టు నిర్మాణానికి 2019లో శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం మారడం వల్ల నిర్మాణ పనులు గత ఐదేళ్లు నత్త నడకన సాగాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రామాయపట్నం పోర్టును త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి



ఆదేశించారు. ఇప్పటి వరకు 51శాతం పనులు పూర్తయ్యాయి. రూ. 1,300 కోట్లు ఖర్చు చేశారు. పోర్టు నిర్మాణం పూర్తి వ్యయం అంచనా రూ. 4,929.39 కోట్లు. పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల నుండి తీసుకున్నాం.

ప్రతి నెల పనులపై రివ్యూ నిర్వహిస్తాం. పనుల్లో ఎక్కడైనా అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటాం. అనుకున్న గడువులోపు పనులు పూర్తి చేయించి, తెలుగు ప్రజల కోరిక నెరవేర్చేందుకు చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు" అని మంత్రి జనార్ధన్ రెడ్డి అన్నారు.

రామాయపట్నం పోర్టు రాష్ట్రానికి ఓ వరం: మంత్రి ఆనం

"రామాయపట్నం పోర్టు రాష్ట్రానికి ఓ వరం. పోర్టు నిర్మాణం త్వరితగతిన పూర్తయితే ఇక్కడ అనేక మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం జిల్లాల యువతకు మంచి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుంది. గత ఐదేళ్లు పోర్టు పనులను నిర్వీర్యం చేసిన వాళ్లు సిగ్గు లేకుండా మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

పెన్షన్లు, జీతాలు ఇవ్వలేమని వైసీపీ వాళ్లు విమర్శిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన రెండవ నెల పెంచిన పెన్షన్లను ఒకటో తారీఖునే 98శాతం ఇచ్చి మా ప్రభుత్వం సత్తా ఏంటో చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. చేతకాని వాళ్లు విమర్శలు చేయడం చాలా హాస్యాస్పదంగా ఉంది. రామాయపట్నంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయం. ప్రతినెల రివ్యూ పెట్టి పనులను వేగవంతం చేసేలా చూస్తానని చెప్పడం తన బాధ్యతల పట్ల మంత్రికి ఉన్న అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు.

కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, మారిటైం బోర్డు సీఈఓ సీ.వీ.ప్రవీణ్ ఆదిత్య, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరుజిల్లా కలెక్టర్ ఆనంద్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యావతి, పోర్టు నిర్మాణం ప్రాజెక్టు డైరెక్టర్ పెరుమాళ్లు, జిల్లా స్థాయి అధికారులు, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, స్థానిక టీడీపీ నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## 2015లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే సీఆర్డీయే పరిధి

- సీఎం నారా చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు:
2015లో ఇచ్చిన జీవో నెంబర్ 207 ప్రకారం 8,352 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే సీఆర్డీయే ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో గుర్తించిన విస్తీర్ణం ప్రకారమే సీఆర్డీఏ పరిధి కొన సాగుతుందని పేర్కొన్నారు.సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 12 అంశాలపై సీఎం చర్చిం చారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. గతంలో ల్యాండ్ పొందిన వాళ్లు మళ్లీ ఎన్నిరోజుల్లో నిర్మాణాలు చేపట్టాలి అనే అంశంపైనా చర్చించారు.

సంపద సృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికే భూ కేటాయింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచిం చారు. గతంలో జరిపిన భూ కేటాయింపులపై పున:సమీక్షించి ఆసక్తి చూపే సంస్థలకే అవకాశం ఇవ్వాలన్నారు. అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ఎటువంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలి అనే అంశంపైనా సీఎం చర్చించారు.

దేశంలో టాప్ 10 కాలేజ్‌లు, టాప్ 10 స్కూల్స్, టాప్ 10 ఆసుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపిన పలు గ్రామాలను మళ్లీ రాజధాని పరిధిలోకి తీసుకురావాల్సి ఉందని అధికారులు సీఎంకు వివరించారు.

గత ప్రభుత్వం చట్టవ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలపై లోతైన సమీక్ష జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నాలుగు లైన్లుగా కరకట్ట రోడ్డు విస్తరణపై ముందుకెళ్లాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చే కౌలును మరో ఐదేళ్ల పొడిగించాలని నిర్ణయించారు.

## రేషన్ బియ్యం పంపిణీ చేసే
# వాహనాల వల్ల ఎలాంటి లాభం లేదు

- రేషన్ పంపిణీ వాహనాలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సంచలన వ్యాఖ్యలు
- ఎండీయూలను త్వరలో రద్దు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం
- వీధి చివర వాహనం పెట్టి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు
- మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి,మహానాడు:
సివిల్ సప్లైస్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షలో రేషన్ బియ్యం పంపిణీ వాహనాలు- ఎండీయూలపై కీలక చర్చ జరిగింది. ఎండీయూ వాహానాల వల్ల నష్టమే తప్ప లాభం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్, ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఎండీయూలను త్వరలో రద్దు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందన్నారు.

ఎండీయూ వాహానాలకు ఇంకా చెల్లింపులు జరపాల్సి ఉండడంతో సమస్యను ఎలా పరిష్కరించాలన్న దానిపై కసరత్తు చేయాలని సీఎం చెప్పుకొచ్చారు. బియ్యం డోర్ డెలివరీ పేరుతో చేపట్టిన విధానం లోపభూయిష్టంగా ఉంద న్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని మంత్రి అన్నారు. వీధి చివర వాహనం పెట్టి మాత్రమే బియ్యం పంపిణీ చేశారు.. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ. 1,844 కోట్లతో 9260 వాహనాలు గత ప్రభుత్వం కొనుగోలు చేసిందని అధికారులు వెల్లడించారు.

రేషన్ బియ్యం తరలింపు వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్ కు వాడుకున్నారన్న అంశంపై సమీక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావన తీసుకొచ్చారు. రేషన్ డీలర్లను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై త్వరలో సమావేశం పెడదామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ విధానంలో సమూల మార్పులకు నిర్ణయం తీసుకున్నారు.

పౌర సరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమన్వయం ద్వారా అందుబాటులో నిత్యావసర వస్తువులు ఉంచాలని మంత్రులతో పాటు అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. 2019 ముందు వరకు సివిల్ సప్లైస్ శాఖ అప్పులు రూ. 21,622 కోట్లు కాగా.. ఐదేళ్లల్లో వైసీపీ ప్రభుత్వం ఆ అప్పులను రూ. 41550 కోట్లకు తీసుకువెళ్లిందని ముఖ్యమంత్రి అన్నారు. రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం, 03, ఆగస్టు 2024

### రైతులకు ఇబ్బంది లేకుండా

# ధాన్యం సేకరణ విధానంలో సమూల మార్పులు


- **పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమన్వయం ద్వారా అందుబాటులో నిత్యావసర వస్తువులు**
- **సివిల్ సప్లై శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు**

**అమరావతి,మహానాడు:**

పౌర సరఫరాల శాఖపై సిఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ధాన్యం సేకరణ విధానం, రేషన్ బియ్యం సరఫరా, డోర్ డెలివరీ విధానం పనితీరు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ వంటి అంశాలపై అధికారులతో సచివాలయంలో శుక్రవారం సమీక్షించారు. గత ప్రభుత్వం ధాన్యం సేకరణ విధానాన్ని అస్తవ్యస్తం చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని సిఎం అన్నారు.

రానున్న రోజుల్లో ఆ తరహా ఇబ్బందులు లేకుండా చూడాలని సిఎం తేల్చి చెప్పారు. రైతులకు ధాన్యం సేకరణ సొమ్ము చెల్లింపులోనూ తీవ్ర జాప్యం చేశారని..దీని వల్ల అన్నదాతలు ఇబ్బందులు పడ్డారని సిఎం అన్నారు. వర్షాలకు తడిచిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను తీవ్ర ఇక్కట్ల పాలుచేశారని సిఎం అన్నారు.

2019 ముందు వరకు సివిల్ సప్లై శాఖ అప్పులు రూ.21,622 కోట్లు కాగా....5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆ అప్పులను రూ.41550 కోట్లకు తీసుకువెళ్లి సివిల్ సప్లై శాఖను నాశనం చేసిందని అన్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై దృష్టిపెట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైశాఖ, మార్కెటింగ్ శాఖ సమన్వయంతో పనిచేస్తే ధరల నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. ప్రస్తుతం సివిల్ సప్లై శాఖ ద్వారా 2,372 కౌంటర్లు ఏర్పాటు చేసి



మార్కెట్ రేటు కంటే చాలా తక్కువ ధరకే కందిపప్పు, బియ్యం అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

మార్కెట్‌లో కందిపప్పు ధర రూ.180 రూపాయలు ఉంటే.... ఈ ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ.150లకు, బియ్యం కూడా కేజీ రూ.48లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. రేషన్ షాపుల్లో మరిన్ని సరుకులు తక్కువ ధరకు అమ్మాలని అధికారులకు సిఎం సూచించారు. గత తెలుగుదేశం హయాంలో రేషన్ షాపుల ద్వారా అనేక రకాల సరుకులు ఇచ్చేవాళ్లమని, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని, వాటిని మళ్లీ పునరుద్ధరించాలని అన్నారు.

బియ్యం డోర్ డెలివరీ అంటూ చేపట్టిన విధానం కూడా లోపభూయిష్టంగా సాగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రంలో ఎక్కడా ఈ వాహనాల ద్వారా రేషన్ డోర్ డెలివరీ జరగలేదని....వీధి చివర వాహనం పెట్టి మాత్రమే పంపిణీ చేశారని అధికారులు సీఎంకు వివరించారు. రేషన్ డోర్ డెలివరీ పేరుతో రూ.1,844 కోట్లతో 9260 వాహనాలు కొనుగోలు చేశారని, అయితే ఆ లక్ష్యం నెరవేరలేదని అధికారులు చెప్పారు.

ఈ వాహనాలను కూడా బియ్యం స్మగ్లింగ్ కు వాడుకున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. వీటి విషయంలో ఎలా వ్యవహరించాలి, రేషన్ డీలర్లను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై పలు ప్రతిపాదనలతో రావాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు.

# వయనాడ్‌లో సహాయక చర్యలు

**వయనాడ్, మహానాడు:**

కేరళలోని వయనాడ్‌లో ప్రకృతి సృష్టించిన విలయంలో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 300 దాటింది. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఇప్పటి వరకు 308 మంది చనిపోయినట్టు అధికారులు నిర్ధారించారు. డ్రోన్ ఆధారిత రాడార్ సాయంతో నాలుగో రోజు కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విలయంలో 200 మందికిపైగా గాయపడ్డారు. భారీ వర్షాలు, ఘటన జరిగిన ప్రాంతానికి సజావుగా వెళ్లే పరిస్థితులు లేకపోవడం, భారీ పరికరాల కొరత వంటివి సహాయక చర్యలను ఆటంక పరుస్తున్నాయి.

పేరుకుపోయిన బురద, నేల కూలిన వృక్షాలు, భవనాలను తొలగించడం కష్టంగా మారింది. ఇండియన్ ఆర్మీ,



ఎన్‌డీఆర్ఎఫ్, కోస్ట్‌గార్డ్, ఇండియన్ నేవీ బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయి. ఒక్కో బృందంలో ముగ్గురు స్థానికులు, అటవీశాఖ అధికారి కూడా ఉన్నారు. మొత్తం 40 బృందాలు ఆరు జోన్లుగా విడిపోయి సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి.

# కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులకు జలకళ

- **సమీక్ష సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**అమరావతి,మహానాడు:**

కృష్ణా నది పరివాహ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వలన మన రాష్ట్రంలో కృష్ణ నదిపై ఉన్న ప్రాజెక్టులకు జలకళ వచ్చింది. శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణమ్మ తల్లి ఆశీర్వాదంతో ఇప్పటికే నిండింది. మరో రెండు మూడు రోజుల్లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కూడా నిండుతుంది. నాగార్జునసాగర్ కాలువలకి, కృష్ణ డెల్టా కాలువలకు ఖరీఫ్ పంట సాగు అవసరమైన నీరు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం సమృద్ధిగా నీరు వస్తున్నందున సాగర్ కాలువలు, కృష్ణ డెల్టా కాలువలు కింద రైతులు అందరూ త్వరగా నారు వేసుకునేందుకు సంసిద్ధులై ఉండాలి. కాలువలలో నీటిని ఆయా ఆయకట్టుదారులకు చివరి వరకు సాగునీటిని అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం కృష్ణకు ఉన్న వరద నీటిని సమర్థ వినియోగం కోసం సాగర్ కాలువల కింద ఉన్నటువంటి త్రాగు సాగునీటి చెరువులకు, జలాశయాలను నింపాలని మంత్రి తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కుడి కాలువ , తెలుగు గంగ కాలువ నుంచి చెన్నైకి తాగునీరు, గాలేరు నగరి, హంద్రీనీవా సుజల స్రవంతి, కర్నూలు కడప కాలవ ప్రాజెక్టులకు సమృద్ధిగా వరద నికర జలాలను పంపించి వీటికి సంబంధించిన వెలిగొడు, గోరకల్లు, బ్రహ్మంగారిమఠం, జీడిపల్లి గండికోట, చిత్రావతి, మైలవరం రిజర్వాయర్ అన్నిటిని నింపవలసిందిగా



అధికారులకు ఆదేశాలు.

కృష్ణా నదిలో వస్తున్న వరద నీటిని విడిచిపెట్టి పెన్నా నదిపై ఉన్న సోమశిల, కండలేరు జలాశయాలను నింపి వరద నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకొనెలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తెలిపారు.







# 50 రోజుల్లో 10వేలకు పైగా గ్రీవెన్స్‌కు అర్జీలు

- **పారదర్శకంగా అర్జీల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక**
- **సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అర్జీదారులందరికి న్యాయం జరిగేలా చర్యలు**
- **మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**

**మంగళగిరి,మహానాడు:**

వస్తున్న అర్జీదారులకు ఇస్తున్న వినతులకు న్యాయం జరిగేలా... ప్రత్యేక చర్యలు చేపడతున్నామని.. దాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి.. ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి.. గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.

ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు.. నాయకులు అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటికే 10 వేలకు పైగా అర్జీలు అందాయని.. ప్రతి అర్జీని సంబంధింత శాఖలకు, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు పంపి... వాటిని పరిష్కరించి. ఆ పరిష్కార ఫలితాన్ని మళ్లీ అర్జీదారునికి తెలియ జేసేలా కృషి చేస్తూ.. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల మన్ననలు చూరగొనేలా నడుచుకొంటామని వారు పేర్కొన్నారు.

మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేడు పాల్గొన్ని ఇరువురు వినతులు స్వీకరించారు. విద్యుత్ సమస్యలతో పాటు వివిధ సమస్యలపై పెద్దఎత్తున అర్జీదారులు పోటెత్తి తమ అర్జీలను అందించారు. నామినేటెడ్ పదవులకోసం రాష్ట్ర అధ్యక్షులకు వినతులు ఇచ్చారు.

- తన బిడ్డ చుండూరు కృష్ణతేజకు 90% అంగవైకల్యం ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ ఇవ్వలేదని... కనీసం కూర్చోలేని స్థితిలో ఉన్న తన బిడ్డయందు దయ ఉంచి వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని మంత్రి గొట్టిపాటి ముందు కృష్ణతేజ తండ్రి చుండూరి బాబు వాపోయారు. వెంటనే స్పందించిన మంత్రి పింఛన్ మంజూరుకు చర్యలు తీసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
- మేము టీడీపీకి చెందిన వాళ్లమని మా కొడుకు పూర్తి 100% అంగవైక్యలం ఉన్నా దివ్యాంగ పింఛన్ ఇవ్వడం లేదని.. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి సంతకం పెట్టించుకు రావాలని... అధికారులు చెప్పగా.. ఆయన వద్దకు వెళితే సంతకం పెట్టలేదని.. పల్నాడు జిల్లా కారంపూడి గ్రామం వాలే వీర నాగేశ్వరరావు వాపోయారు.. తన కొడుకు ఆరోగ్యం సక్రమంగా లేదని... తన కొడుకుకి పూర్తి అంగవైక్యలం పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు.
- తన బిడ్డ సునీల్ కుమార్ ను నవజీవన సంస్థకు చెందిన వ్యక్తి తీసుకెళ్లి ఎన్నారై ఆసుత్రిలో చేర్పించి ప్రాణాలు తీశారని.. ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఒక్కగాని ఒక్క బిడ్డను చంపేసి అతని అవయువాలు తీసుకున్నారని... వెంటనే పోస్ట్ మార్టం చేసి నిజాలను బయట పెట్టాలని.. విజయ వాడకు చెందిన తల్లి నిర్మల కుమారి నేతలముందు వాపో యింది. ఆమెకు ప్రభుత్వ పరంగా సాయం చేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు.
- గత ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని అసలు పట్టించుకోలేదని... అగ్రిగోల్డ్ బాధితులు సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించినందున తమపై దయ ఉంచి సీఎం చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అగ్నిగోల్డ్ బాధితులు వాపోతూ గ్రీవెన్స్ లో వినతి అందించారు.
- నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు కు చెందిన ఆకుల నారాయణ విజ్ఞప్తి చేస్తూ... వైసీపీ నేతల దౌర్జన్యాలతో తాను ధాన్యం అమ్ముకోలేక పోతున్నానని వడ్డీలకు తెచ్చుకుని వడ్ల వ్యాపారం చేస్తున్న తాను వైసీనేతల దుర్మార్గం వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని... దయచేసి ధాన్యం అమ్ముకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం సూదివారిపాలెం మరియు అంబటి వారిపాలెం గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ... ఈ రెండు గ్రామాలకు ఒకటే మంచినీటి చెరువు ఉందని... దాంట్లో చేపలు పెంచుతూ రసాయనాలు, జంతు కళేబరాలను వేస్తున్నారని.. తాగునీటిని కలుషితం చేస్తు న్నారని.. నీటి కలుషితంతో చర్మవ్యాధులు, అతిసార, డెంగ్యూ లాంటి వ్యాధుల బారిన పడుతున్నామని ఆ రెండు గ్రామాల ప్రజలు వాపోయారు. దాన్ని అరికట్టి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని కోరారు. వాటర్ ట్యాంక్ ఫిల్టర్ బావి పునర్నిర్మాణం చేయాలని కోరారు. గ్రామంలో హిందూ స్మశాన వాటిక పల్లంలో ఉందని... దాంతో దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉందని... నీటి వసతి కూడా లేదని.. దయ ఉంచి ఈ సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తిచేశారు.
- నరసాపురం మండలం L.B చెర్ల గ్రామానికి చెందిన పసుపులేటి కనకదుర్గ అనే మహిళ ఫిర్యాదు చేస్తూ... తోట లక్ష్మణ కుమార్. అనే వ్యక్తి వలన తన భర్తకు తాను విడాకులు ఇవ్వవలసి వచ్చిందని... తరువాత తోట లక్ష్మణ్ కుమార్ తనను పెళ్లి చేసుకున్నాడని కొంత కాలాని నువ్వు ఎవరో నాకు తెలియదని తన దగ్గర నుండి వెళ్లిపోవాలని ఇబ్బంది పెడుతున్నాడని.. కనక దుర్గ వాపోయింది. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని.. తనకు న్యాయం చేయాలని... లేదంటే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు.
- గతంలో తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా హనుమంతాపురం గ్రామం బూత్ నెంబర్ 195 లో వైసీపీ నాయకులు దొంగఓట్లు వేస్తుంటే... అడ్డుకున్నందుకు నాడు ఎస్సై చంద్రమౌళి తనను తీవ్రంగా దుర్భాషలాడి తన వయసును కూడా పట్టించుకోకుండా అవమా నించాడని... టీడీపీ నాయకులు జె.వి.రమణయ్య నాయుడు నేడు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. నాడు దొంగ ఓట్లకు సహకరించిన ఎస్సై పై చర్యలు తీసుకోవాలని కోరారు.
- ఏఎన్ ఎమ్ నుండి జీఎన్ ఎమ్ శిక్షణ కోసం వచ్చిన తాము రెండు సంవత్సరాలపైనా శిక్షణ ఇచ్చి పరిక్ష నిర్వహించారని... అందులో అందులో 84 మందిని అన్‌క్వాలిఫై చేశారని... వారికి మళ్లీ పరీక్ష నిర్వహించి తగు న్యాయం చేయాలని రాజమండ్రి నుండి వచ్చిన ఏఎన్ఎమ్‌లు విజ్ఞప్తి చేశారు. అలాగే ANM2లు తమకు పనిగికి తగిన వేతం ఇవ్వడం లేదని...తమ యందు దయ ఉంచి పనికి తగిన వేతం వచ్చేలా కృషి చేయాలని గ్రీవెన్స్‌లో వినతి పత్రాన్ని అందించారు.
- తాను గుంటూరు జిల్లాలోని దాసరిపాలెం ఐటీసీ కంపెనీలో పనిచేస్తుండగా తన చేతి వేళ్లు తెగిపోయాయని.. చేతివేళ్లు నష్టపోయిన తనకు కంపెనీ నష్టపరిహారం చెల్లించేందుకు నిరాకరిస్తోందని.. తనకు జాబ్ ఇప్పించి ఆదుకోవాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టి చెరుకూరు మండలం పల్లపాడు గ్రామానికి చెందిన సాయి మహేష్ విజ్ఞప్తి చేశాడు.
- ఏపీ ట్రాన్స్ కో నెల్లూరు సర్కిల్, 220 kv ఆత్మకూరు,



220kv రాచర్లపాడు, 132kv వింజమూరు సబ్ స్టేషన్‌ల యందు తొలగించిన కార్మికులను తిరిగిని విదుల్లోకి చేర్కోవాలని వారు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు.

- మాకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని ఏపీసీ ఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది వాపోరారు. 18 నెలలుగా తమకు జీతాలు రాలేదని నేతలకు తెలిపారు. బాపట్ల జిల్లా DPM జీతాలు అడిగే దుర్భాషలాడు తుందని తమకు జీతాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.
- కడప జిల్లా వేముల మండలం వేముల గ్రామానికి చెందిన బేరి దేవభూషణం విజ్ఞప్తి చేస్తూ.. తాను 2017వ సంవత్సరంలో చిన్నతోట కృపారావు నుండి ఇళ్లు కొన్నామని... దానికి సంబంధించి పూర్తి డబ్బులు చెల్లించినా కృపారావు, పార్థసారథిరెడ్డిలు కుట్ర పూరితంగా ఇంటిని రిజిస్ట్రేషన్ చేయడంలేదని వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు కు చెందిన మహిళన రూ. 20,000లకు చెందిన తన ఫోన్‌ను రూ.2000 లకు తాకట్టు పెట్టానని.. ఆ డబ్బులు తిరిగి చెల్లించినా తన ఫోన్ ఇవ్వడంలేదని.. తన ఫోన్ ఇప్పించాలని గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- పార్టీకోసం పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవులను ఆశిస్తూ... నేడు పెద్ద ఎత్తున్న అర్జీలు తీసుకు వచ్చి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావుకు అందజేశారు. తామ పార్టీకోసం చేసిన పనిని గుర్తించి తగిన నామినేటెడ్ పదవిని ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.

వైసీపీ భూ కబ్జాల సమస్యలు, భూ ఆక్రమణ సమస్యలు... అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో పింఛన్ రాని వారు... విద్యుత్ లైన్ సమస్యలు. విద్యుత్ అధికారల ఆగడాలు, కళాకారుల సమస్యలు ఇసుక పాలసీ, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ సమస్యలు, ట్రాన్సఫర్‌ల కోసం ఉద్యోగులు ఇలా వందల మంది అర్జీదారులు తమ వినతులు నేతలకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం, 03, ఆగస్టు 2024

# స్థానిక సంస్థల విలీన ప్రక్రియ తగదు

- కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే..
- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ప్రభాకర్



హైదరాబాద్, మహానాడు: ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు. నిపుణుల సూచనలు తీసుకోకుండా, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జీహెచ్ఎంసీ పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంపై ఆయన తప్పుబట్టారు. 15 ఏళ్ల కిందట హైదరాబాద్ శివారులోని ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని మండిపడ్డారు. మరో వైపు హైదరాబాద్ మహానగరం మ్యాన్‌హోల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్‌జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్‌గా మిగిలిందన్నారు. రాష్ట్రంలోని గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు. నిజాం కాలంనాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించకపోవడం, చెరువుల పూడిక తీయకుండా, సుందరీకరణ జరపకుండా నిర్లక్ష్యం చేశాయని మండిపడ్డారు. కేవలం ఆదాయాన్ని కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ శివారులోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను విలీనం చేయాలనే ఆలోచన చేస్తోందని విమర్శించారు. ముందు స్థానిక ప్రజాభిప్రాయం తీసుకోవాలని, సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్లు, కౌన్సిలర్లతో, కార్పొరేషన్ల మేయర్లు, కార్పొరేటర్లతో విస్తృత స్థాయి చర్చలు జరిపిన తర్వాతే అడుగు ముందుకు వేయాలని హెచ్చరించారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా, పౌరుల నిర్ణయాలకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు.

## ఈనెల 5,6 తేదీల్లో జరిగే

# కలెక్టర్ల సమావేశంపై సి.ఎస్. వీడియో సమావేశం



అమరావతి,2 ఆగస్టు,మహానాడు: ఈనెల 5,6 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో జరుగనున్న కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన అంశాలపై ఆయా శాఖల కార్యదర్శులతో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను శాఖల వారీగా సమీక్షించారు. రానున్న 100 రోజుల కార్యాచరణపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసే విధంగా ప్రజెంటేషన్ ఉండాలని కార్యదర్శులకు సి ఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశానికి సంబంధించిన మినిట్ టు మినిట్ కార్యక్రమంపై చర్చించారు.

5వ తేదీ ఉ 10 గం.ల నుండి ఉ.11గం.ల మధ్య సియం, డిప్యూటీ సియం తదితరుల ప్రారంభ ఉపన్యాసాలు ఉంటాయని తదుపరి పలు అంశాలపై సమీక్ష ఉంటుందని అన్నారు. 6వ తేదీన కలెక్టర్లు, ఎస్పీలతో సంయుక్త సమావేశం ఉంటుందని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు.

ఈ వీడియో సమావేశంలో ఎంఏయుడి,వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అనిల్ కుమార్ సింఘాల్, యం.టి. కృష్ణబాబు,ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.ఆదినారాయణ ,ప్రణాళికా శాఖ సంచాలకులు రాంబాబు, తదితర అధికారులు పాల్గొన్నారు.

అలాగే రెవెన్యూ,వ్యవసాయ, అటవీ,ఇంధన,గృహ నిర్మాణ, శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పి సిసోడియా, బి.రాజ శేఖర్, అనంత రాము,కె.విజయా నంద్,అజయ్ జైన్,అదనపు డిజి కుమార్ విశ్వజిత్, సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,ముఖ్య కార్య దర్శులు కాంతి లాల్ దండే,కె.సునీత,శశి భూషణ్ కుమార్,సురేశ్ కుమార్, కార్యదర్శులు కె.శశిధర్,సౌరవ్ గౌర్ తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# 2029 ఎన్నికలు లక్ష్యంగా పని చేయండి

- ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులతో మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి,మహానాడు: 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయానికి కీలకంగా పని చేసిన ఎన్ ఆర్ ఐ టీడీపీ ప్రతినిధులు ఇక నుండి 2029 ఎన్నికలు లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. శుక్రవారం సచివాలయంలో తనను కలిసిన ఎన్ ఆర్ ఐ టీడీపీ ప్రతినిధులతో ఆయన కాసేపు మాట్లాడారు.


తమ బృందం ఎన్ ఆర్ ఐ టెక్ బ్రెయిన్స్ పేరుతో 2024 ఎన్నికల సమయంలో చేసిన కృషి గురించి మంత్రి అనగానికి వివరించారు. తాము రాత్రింబవళ్లు కష్టపడి 175 నియోజకవర్గాలకు కావాల్సిన సమాచారాన్ని అందించామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో బూతుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేశామని, బూతుల వారీగా దొంగ ఓట్లను తొలగించేందుకు కృషి చేశామని చెప్పారు.

ఓటర్ల జాబితాను తప్పులు లేకుండా తయారుచేసేందుకు ఎన్నికల సంఘంతో కలిసి కూడా పని చేసినట్లు చెప్పారు. కూటమి అభ్యర్థుల గెలుపుకోసం కోటి 80 లక్షల మందికి వాట్సాప్ మేసేజ్లు పంపినట్లు చెప్పారు. ఎన్ ఆర్ ఐ టీడీపీ సభ్యులు ఎంతో శ్రమకొర్చి డబ్బులు ఖర్చు పెట్టుకొని పార్టీ కోసం కష్టపడ్డారని, వారి సేవలు ఎప్పటికీ మరవబోమని మంత్రి అనగాని అన్నారు. కాగా ఇక నుండి 2029 ఎన్నికలు లక్ష్యంగా పని చేయాలని కోరారు.

అదే లక్ష్యంతో గ్రీవెన్స్ యాప్ అనే ఒక అప్లికేషన్ను తాము రూపొందిస్తున్నట్లు ఎన్ ఆర్ ఐ టీడీపీ ప్రతినిధులు తెలిపారు. ఈ యాప్ ద్వారా ప్రతి మంత్రి, ప్రతి నాయకుడు తమ వద్దకు వచ్చే వినతులను వేగంగా పరిష్కరించగలుగుతారని, తద్వారా ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగి రానున్న ఎన్నికల్లో లబ్ది చేకూరుతుందని ప్రతినిధులు కిరణ్ తుమ్మల, సూర్య తెలప్రోలు, మురళీ కోగంటి, తేజ్ మన్నవ, వల్లభనేని నాగేశ్వరరావు, యలమంచలి వెంకట్, మనోజ్ లింగా తెలిపారు.

## రాజాం విద్యార్థికి

# రూ.40 లక్షల ప్యాకేజ్‌తో ఉద్యోగం



రాజాం,మహానాడు: రాజాంలోని జీఎంఆర్ ఐటీ కళాశాలకు చెందిన విద్యార్థి నిర్మల ప్రియ పారిస్లోని గ్రూప్ ADP అంతర్జాతీయసంస్థలో 40 లక్షల జీతంతో ఉద్యోగానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు. నిర్మల ప్రియ తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామం వాసి. ఆమె తండ్రి వెంకట రావు ఓ సాధారణ క్యాటరింగ్ వ్యాపారి. సైబర్ సెక్యూరిటీ కోర్స్‌ని పూర్తి చేయడం ద్వారా ఈ కొలువును సాధించగలిగానని ఆమె అన్నారు.

## వర్గీకరణ ఉద్యమానికి ప్రాణ వాయువు

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి





అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ సామాజిక వర్గంలోని ఉప కులాల మధ్య ఏర్పడిన విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక విషయాల్లోని అసమతుల్యత ఎస్సీ ఉప కులాల వర్గీకరణ ఉద్యమానికి ఊపిరిపోసింది. ఈ ఉద్యమానికి ప్రాణ వాయువుగా 'మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి' నిలిచింది.

1970 దశకం నాటికే అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్సీ సామాజిక వర్గంలో వివిధ ఉప కులాలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ ఫలాలు పొందుతున్న తీరులో వైరుధ్యాలు కనిపించాయి. మిగతా ఉప కులాలను కాదని, మాల సామాజిక వర్గం మాత్రమే మెజారిటీగా రిజర్వేషన్ ఫలాలను పొందటంతో ఎస్సీలలోని ఉప కులాల మధ్య అంతరం స్పష్టంగా కనపడింది. ఈ వ్యత్యాసాన్ని తొలగించ టానికి అప్పట్లోనే ప్రయత్నాలు మొదలయ్యాయి.

మాదిగ సామాజిక వర్గం ఈ అంతరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళింది. కానీ శాసన సభలోని 39ఎస్సీ సీట్లలో 30 మంది ఎమ్మెల్యేలు మాల సామాజిక వర్గమే ఉండటంతో సరి దిద్దే సాహసం ప్రభుత్వం చేయలేకపోయింది. అప్పటి నుండి నలుగుతూ వస్తున్న ఈ సమస్య ఉద్యమ రూపం సంతరించు కునే దిశగా 'మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి' ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994 జులై 7న ఆవిర్భవించింది.

మందకృష్ణ మాదిగ నాయకత్వంలో, కృపాకర్ మాదిగ కార్యదర్శిగా పోరుబాట పట్టింది. అనతి కాలంలోనే ఎస్సీ ఉప కులాల మధ్యన జరుగుతున్న వివక్ష పూరిత పంపకాలను సమాజంలోకి తీసుకుపోయి సాధారణ ప్రజలు, మేధావి వర్గం మద్దతు కూడగట్టగలిగింది.

నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో ఆర్యుల కాలం నుండి అనుభవిస్తున్న అస్పృశ్యతను రూపుమాపి, షెడ్యూల్డ్ కులాల మీద ఉన్న వివక్షను తొలగించి ఆత్మ గౌరవంతో జీవించేలా డాక్టర్ బి. ఆర్ అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్ ఫలాలను హేతుబద్ధంగా పంపిణీ చేసినప్పుడే రాజ్యాంగము కల్పించిన రిజర్వేషన్ల అసలు లక్ష్యం నెరవేరుతుందని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం ప్రభుత్వం 'జీవో' ద్వారా1997 జూన్ 6 న ఎస్సీలను 'ఎ బి సి డి' లుగా వర్గీకరించింది.

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీ వర్గీకరణయే లక్ష్యంగా ఏర్పడి ఎస్సీ ఉప కులాల ఉద్యమాన్ని విజయ వంతంగా ప్రజల్లోకి తీసుకుపోగలిగింది. సమాజంలో అప్పటికే కొనసాగుతున్న బీసీ – ఎ బి సి డి రిజర్వేషన్ల మాదిరిగా ఎస్సీలను కూడా ఎ బి సి డి లుగా ఏర్పాటు చేయడమే సమంజసం, అప్పుడే జనాభా దామాషా ప్రకారం అన్ని ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుంది అనే భావన ఆంధ్రప్రదేశ్ సమాజంలో నెలకొన్నది.

ఆ కోణంలోనే దాదాపు అన్ని వర్గాల మద్దతు ఎస్సీ వర్గీకరణకు లభించటంతో, నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ విషయంలో వెనకడుగు వేయకుండా ముందుకు పోయి 2000 సంవత్సరంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ 'చట్టం' తెచ్చారు.

అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాల్లో ముందు వరసలో ఉన్న మాల సామాజిక వర్గం 'అదనపు' ప్రయోజనాలను కోల్పోవడం ఇష్టం లేక తనకున్న న్యాయవ్యవస్థలోని మేథో సంపత్తిని ఉపయోగించుకుని సుప్రీం కోర్టులో సవాలు చేయడంతో, ఎస్సీ ఉప కులాల మధ్య ఉన్న అంతరాన్ని, వివక్షను గుర్తిస్తూనే ఎస్సీ కులాల రిజర్వేషన్లను ఉప కులాల వారీగా వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదనే సాంకేతిక కారణాలతో 2004 నవంబర్ లో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ కొట్టివేసింది.

2004 వరకు రిజర్వేషన్ ఫలాలను జనాభా దామాషా ప్రకారం పొందుతున్న మాదిగ, మాదిగ ఉప కులాలకు ఆ తీర్పు ఆశనిపాతంగా పరిణమించింది. దానితో మళ్ళీ వర్గీకరణ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాదిగ, మాదిగ ఉప కులాలు, వ్యతిరేఖంగా మాల సామాజిక వర్గం చీలిపోయి ఎవరి ప్రయత్నాలు వారు చేయడం ప్రారంభించారు. కానీ మాదిగ సామాజిక వర్గం



న్యాయమైన డిమాండ్‌కు తలొగ్గి 2004లో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ సవరణ కోరుతూ శాసన సభలో తీర్మానం చేశారు.

ఆ తరవాత మాదిగ సామాజిక వర్గం నుండి తీవ్రమైన వత్తిళ్లు రావడంతో అప్పటి ప్రభుత్వం సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జస్టిస్ ఉషా మెహ్రా నేతృత్వంలో 2004లో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. నాలుగు సంవత్సరాల సుదీర్ఘ అధ్యయనం తర్వాత 2008 మే నెలలో మంత్రి మీరాకుమార్‌కు కమిషన్ నివేదికను అందించింది.


రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు సవరణ చేయాలని, ఆ ఆర్టికల్‌లో 3వ క్లాజును చేర్చడం ద్వారా, రాష్ట్రాల శాసన సభలు ఏకగ్రీవ తీర్మానం చేసిన పక్షంలో ఉప కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4)ను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వమే ఉప కులాల వర్గీకరణ నిర్ణయం తీసుకుని జనాభా దామాషా ప్రకారం వివిధ ఉప కులాలకు రిజర్వేషన్ కోటాను నిర్దేశించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపడవచ్చని తెలియజేసింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అన్నీ రాజకీయపార్టీలు ఎస్సీ వర్గీకరణకు అనుకూల ప్రకటనలు చేస్తూ వచ్చారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహోద్యమం కొనసాగుతుండటంతో రెండు తెలుగు ప్రాంతాలలో ఎస్సీ వర్గీకరణ అంశం కొంతకాలం కోల్డ్ స్టోరేజ్ లోకి నెట్టివేయబడింది.

ఐనా మాదిగలు తమ పోరాట పటిమను కోల్పోకుండా వర్గీకరణ ఉద్యమాన్ని కొనసాగిస్తూనే వచ్చారు. నాంపల్లిలోని గాంధీ భవన్ లో నేరుగా తమ నిరసనను తెలియజేసే క్రమంలో, వర్గీకరణ ఉద్యమ తీవ్రతను తెలియజేయాలనే తలంపుతో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గాంధీ భవన్‌ను ముట్టడించి ఆత్మాహుతికి పాల్పడటం పౌర సమాజాన్ని తీవ్రంగా కలిచివేసింది. ఆ దురదృష్టకర సంఘటన అమరుల కుటుంబాలను కడుపుకోతకు గురిచేసింది.

భారతీయ జనతా పార్టీ తన 2014 ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ అమలు అని హామీ ఇచ్చింది. అలాగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధికారంలోకి వచ్చిన తెరాస పార్టీ వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో 2014 నవంబర్ 29న ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపింది.

అప్పటి ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఢిల్లీ వెళ్లి



కేంద్రమంత్రి వెంకయ్య నాయుడుని కలిసి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే ప్రక్రియను చెప్పట్టాల్సిందిగా కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రధాని నరేంద్ర మోడీకి వర్గీకరణ విషయమై పలుమార్లు విజ్ఞప్తి చేశారు. మందకృష్ణ మాదిగ బీజేపీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు.

అదే కోవలో ఢిల్లీ వెళ్లి వెంకయ్య నాయుడిని కలిశారు. 2016 నవంబర్ 27న హైదరాబాద్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ ధర్మ యుద్ధ బహిరంగ సభకు హాజరైన వెంకయ్య నాయుడు వర్గీకరణ చట్టబద్ధతకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఢంకా బజాయించి మరీ చెప్పారు. ఇలా అన్ని పార్టీలు వర్గీకరణకు అనుకూలంగా తమ అభిప్రాయాన్ని తెలియజేశాయి.

2004లో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వర్గీకరణ సాధ్యం కాదని వ్యాఖ్యనించిన దానికి విరుద్ధంగా జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం 2020లో పంజాబ్ వర్సెస్ దేవీందర్ సింగ్ కేసులో వర్గీకరణకు అనుకూలంగా వ్యాఖ్యానించింది.

2023 నవంబర్ 11న సికింద్రాబాద్‌లో జరిగిన అణగారిన వర్గాల విశ్వరూప మహాసభలో పాల్గొన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ 'దేశ వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని, మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలకడానికి త్వరలోనే కమిటీని వేసి న్యాయం చేస్తామనీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మాదిగల చిరకాల కోరికను భారత ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ముప్పై ఏళ్లుగా సాగుతున్న పోరాటంలో తాను తోడుగా ఉంటానని, మందకృష్ణ నేతృత్వంలో తాను ఒక సహాయకుడిగా పని చేస్తానని చెప్పారు.

అలాగే ఇటీవల తెలంగాణలో జరిగిన 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా టీపీసీసీ తన ఎన్నికల మానిఫెస్టోలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామనే అంశాన్ని పొందుపర్చింది.

"డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తన "స్టేట్స్ అండ్ మైనారిటీస్" పుస్తకంలో "షెడ్యూల్డ్ కులాల భద్రతలు" అనే శీర్షికతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను స్పష్టంగా సమర్థించారు.

2024 ఫిబ్రవరిలో సుప్రీం కోర్టు విస్తృత ధర్మాసనం వర్గీకరణ విషయంలో విచారణ చేపట్టింది. ఆ సందర్భంగా రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ కులాలకు కల్పించిన రిజర్వేషన్లను వర్గీకరించాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. శతాబ్దాలుగా అణచివేతకు గురైన కులాలకు సమ న్యాయం చేసేందుకే రాజ్యాంగంలో రిజర్వేషన్ల పరిరక్షణలు పొందుపరిచారని, దాన్ని అసలు లక్ష్యం నెరవేరాలంటే వర్గీకరణ సరైన చర్య అని స్పష్టం చేసింది.

సామాజిక విద్య ఉద్యోగ ఆర్థిక స్థాయిలను అనుసరించి ఎస్సీ, ఎస్టీ వర్గాలలోని అన్నీ కులాలు ఒకేస్థితిని కలిగి ఉన్నాయని భావించడం సరికాదని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం అభిప్రాయపడింది.

2024 ఆగష్టు 1న సుప్రీంకోర్టు 7 జడ్జిల బెంచ్ 6:1 మెజారిటీతో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ అనుమతించబడుతుందనే చారిత్రాత్మక తీర్పును అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం వెలువరించింది.

-రామకృష్ణ మనిమద్దె

9494353828

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం, 03, ఆగస్టు 2024

# తల్లిపాలతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**మహానాడు:మహానాడు:**
తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది, తల్లిపాలతో బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి మంచి పోషణ లభిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యర ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణులకు, బాలింతలకు, బాలికలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పరంగా అందజేస్తున్నట్లు తెలిపారు.






# సహకార సంఘాల్లో అవకతవకలపై విచారణ చేపట్టాలి

- కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే

**గుంటూరు, మహానాడు :**
జీడీసీసీ బ్యాంక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలంటూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్‌లకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ... వైసీపీ పాలనలో సొసైటీ పాలక వర్గం ఆధ్వర్యంలోనే నకిలీ పాస్ బుక్కులు, ఇతర



డాక్యుమెంట్స్ సృష్టించారన్నారు. బినామీ పేర్లతో రుణాలు ఇచ్చారు. నోటీసులు అందుకున్న రైతుల పేరు మీద నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారు. దీంతో రైతుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఆనాటి పాలకవర్గంపై కేసులు నమోదు చేయాలన్నారు.
సహకార రంగం రైతులకు మేలు చేసే విధంగా పని చేయాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం. నకిలీ రుణాలు పొందిన వారి ఆస్తులు జప్తు చేయాలి. కమిటీ వేసి విచారణ జరపాలి. నలభై రోజుల్లోగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద

**శ్రీశైలం/నాగార్జున సాగర్, మహానాడు:**
పై నుంచి వరద పోటెత్తుతుండడంతో శ్రీశైలం ప్రాజెక్ట్ 10 గేట్లు అధికారులు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 3,09,600 క్యూసెక్కులు



కాగా, ఔట్ ఫ్లో 5,18,539 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రస్తుత నీటిమట్టం 883.80 అడుగులు ఉంది.

## నిండుతున్న నాగార్జునసాగర్

శ్రీశైలం నుంచి నీరు వదలడంతో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద పెరిగింది. ఇన్ ఫ్లో 4,91,602 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 30,886 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు.. ప్రస్తుత నీటిమట్టం 545.20 అడుగులు వద్ద ఉంది.

# ఎమ్మెల్యే గల్లా మాధవి నిర్ణయం స్ఫూర్తిదాయకం

- మొదటి జీతం సేవా కార్యక్రమాలకు వెచ్చించిన ఎమ్మెల్యే
- గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు

**గుంటూరు, మహానాడు:**
గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ రాజకీయాల స్ఫూర్తితో తన నెలవారి జీతాన్ని ప్రజలకు అంకితం చేసిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి నిర్ణయం యువతకు స్ఫూర్తి దాయకమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు.
ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలిగా గల్లా మాధవి తనదైన శైలిలో ప్రజలకు అండగా ఉంటూ గుంటూరు అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న తీరు అభినందనీయమన్నారు. అలాగే ప్రభుత్వం ఎమ్మెల్యేగా తనకిచ్చిన నెలవారీ జీతం 1 లక్షా 50 వేల రూపా




యలను ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలకు ఇస్తామని ప్రకటించటం నేటి తరానికి గల్లా మాధవి స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు.
ఎమ్మెల్యేగా అందుకున్న మొదటినెల జీతం 1,75,000 నుంచి అందులో 20 వేల రూపాయలు తిరుమల తిరుపతి దేవస్థానానికి, 25000 రూపాయలు పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లకు, నియోజక వర్గంలో పేదల కోసం రూ.పదివేలతో దుప్పట్లు, సచివాలయాల పరిధిలో పదివేల రూపాయలతో మొక్కలు కొనుగోలు చేసి వాటిని, 50 వేల రూపాయలు ఎన్డీఏ కూటమిలో ఉన్న పేద కార్యకర్తలకి ఒక్కొక్కరికి 5000 చొప్పున 10 మందికి ఆర్థిక సాయం, డివిజన్లో సాయం కోసం ఎదురుచూసే పేద ప్రజల కోసం ఒక్కొక్కరికి 10000 చొప్పున ఐదుగురికి 50 వేల రూపాయలు అందజేయనున్నారు.
నియోజకవర్గంలో ఎమ్మెల్యే గల్లా మాధవి జీరో కరప్షన్ పాలిటిక్స్‌కు పెద్దపీట వేసి నూతనంగా రాజకీయాల్లోకి రావాలనుకునే యువతీ యువకులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారన్నారు.

# పింగళి తయారు చేసిన పతాకం.. జాతికే గర్వకారణం

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

**మహానాడు, విజయవాడ రూరల్ (గొల్లపూడి):**
ప్రముఖస్వాతంత్ర్య సమరయోధుడు, త్రివర్ణ పతాక రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు.. వెంకయ్య గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సాయిపురం కాలనీలో వెంకయ్య మనుమరాలు మునిపల్లి ఛాయదేవి స్వగృహంలో ఆమెను శాలువాతో సత్కరించి పింగళి వెంకయ్య గారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఛాయాదేవిని సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.
మహాత్మా గాంధీజీ సూచనపై ఆకుపచ్చ, కాషాయ రంగులుతో పాటు తెలుపు కూడా చేర్చి త్రివర్ణ పతాకాన్ని వెంకయ్య రూపొందించారన్నారు. మధ్య



నున్న రాట్నం గ్రామ జీవనాన్ని, రైతు కార్మికత్వాన్ని స్ఫురింపజేస్తుందన్నారు. కార్మిక, కర్షకులపై ఆధార పడిన భారతదేశం, సత్య హింసలను ఆచరించడంతో సుభిక్షంగా ఉంటుందని మన ఆశయం. ఆ ఆశయ చిహ్నమే మన త్రివర్ణ పతాకమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతోనే దళితులకు న్యాయం

- అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య

**మహానాడు, అమరావతి:**
ఎస్సీ, ఎస్టీ కులాల రిజర్వేషన్ ప్రక్రియలో ఉప వర్గీకరణ అంశాన్ని రాష్ట్రాలకు బదలాయిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను, ఎస్టీలకు ఉన్న 7.5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వాలు పెంచాల్సిన అవసరం ఉందని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనితోపాటు ప్రభుత్వ రంగ ఉద్యోగాలు బాగా తగ్గినందున, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో కూడా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు జరిపేందుకు ప్రభుత్వాలు దోహదం చేయాలని కోరారు. ప్రజాస్వామిక దేశంలో ఆయా సామాజిక వర్గాలు వారి ఉద్యోగ, విద్య అవకాశాలను కోరుకోవడంలో తప్పు లేదని, కానీ ఉప వర్గీకరణ అంశం రాజకీయ పార్టీలకు నైవేద్యంగా మారి కులాల మధ్య



చిచ్చు పెట్టే కుట్రల పట్ల ఆయా సామాజిక కులాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సుదీర్ఘమైన న్యాయ పోరాటంలో సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయాన్ని మరువరాదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉప వర్గీకరణకు మద్దతుగా నిలిచిన నేపథ్యంలో సుప్రీం కోర్టులో అనుకూల అఫిడవిట్ దాఖలు చేసినందుకు ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 పద్దతిలో ఉప వర్గీకరణ అమలును ఆయా రాష్ట్రాలకు హక్కులు కల్పిస్తూ తీర్పు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ తీర్పును ఒకరికి జయం గానూ , మరొకరికి అపజయం గానూ, కొందరికి ఖేదం గానూ, ఇంకొందరికి మోదంగానూ భావించవద్దని తెలిపారు. రాబోవు కాలంలో ఉప వర్గీకరణ అంశం రాజకీయ పార్టీలకు పావులుగా మారే ప్రమాదం ఉందని, ఎస్సీ ఎస్టీలు ఇలాంటి ప్రమాదాలను ఎదుర్కొనేందుకు ఐక్యతను పాటించాలని తెలిపారు.
అణగారిన వర్గాలు ఐక్యమత్యంతో ఉంటేనే అణచివేతలను ఎదుర్కొగలవు అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హితవును ఏ వివక్షా కులం మరువ కూడదని పేర్కొన్నారు. ఏ జాతి, ఏ సామాజిక వర్గం చైతన్యంతో ఉంటుందో, ఐక్యతను చూపుతుందో, అలాంటి జాతి మనుగడలో ఉంటుందన్న సత్యం మరువ రాదని బాలకోటయ్య ఎస్సీ ఎస్టీ మేధావులకు, నాయకులకు, ప్రతినిధులకు సూచించారు.

# ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ

**గుడివాడ,మహానాడు:**
గుడివాడ ఏరియా వైద్యశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో సమస్యలు తలెత్తితే...



ప్రజా వేదికలో ఫిర్యాదు చేయాలంటూ రోగులు కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ముందుగా హాస్పిటల్ ఓపి రిజిస్టర్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే సక్రమంగా మందులు అందుతున్నాయా లేదా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో ఇటీవల గర్భిణి మృతి చెందడంతో.. ఆ విషయం వైద్యుల వివరణను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. గైనకాలజిస్ట్ వార్డులో అంది స్తున్న వైద్య పరీక్షలను పరిశీలించి. పరీక్షలు చేయించు కునేందుకు హాస్పిటల్‌కు వచ్చిన గర్భిణులతో మాట్లాడారు. హాస్పటల్లో ఉన్న పూర్తిస్థాయి సమస్యలను లిఖితపూర్వకంగా రాసి తను దృష్టికి తీసుకువస్తే.... పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సూపరిండెంటెంట్ ఇందిరా దేవితో ఎమ్మెల్యే రాము అన్నారు.
కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లోని వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల పోరాటాలతో ఎస్సీ వర్గీకరణ కల సాకారం

**మహానాడు, నందిగామ టౌన్:**
తెలుగుదేశం ప్రభుత్వం అన్ని తరగతులకూ సమ న్యాయం జరగాలని 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ వేసి దేశంలోనే మొదటిసారి ఎస్‌సి వర్గీకరణపై ముందడుగు వేసిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. సామాజిక న్యాయం గెలవాలనేది టిడిపి సిద్ధాంతమని, అత్యంత నిరుపేదలకు ఫలాలు అందించేందుకు వర్గీకరణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 30 ఏళ్ల కిందటే చంద్రబాబు సామాజిక న్యాయాన్ని అమలు చేశారని లోకేశ్ వెల్లడిరచారు. రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు చేయడం వల్ల అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. అన్ని తరగతులకూ సమన్యాయం జరగాలని వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి నరేంద్ర మోడీ, చంద్రబాబు అండగా నిలిచారన్నారు. దళితులు ఐక్యంగా వుండి అభివృద్ధి సాధించాలని, ఆర్థికంగా సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ప్రతిభకు తోడ్పాటు

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**మహానాడు, చందర్లపాడు:** చందర్లపాడు మండలం కోనయపాలెం గ్రామంలో పదవ తరగతిలో 400కు పైగా మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులకు శ్రీ సాయి ఆరాధన క్షేత్రం షిరిడి, విజయవాడ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారి చేతులు మీదుగా స్కాలర్ షిప్పులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న ఆశలను సాధించే దిశగా తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు.




కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి మహంకాళి మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు, స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్,ఎన్డీఏ నేతలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

08

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024

జూబ్లీహిల్స్ నివాసంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి. సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్, మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, తదితరులు.





## మాజీ సర్పంచ్‌ల అరెస్టులు అక్రమం

- బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి

మహానాడు, హైదరాబాద్: తాము ప్రభుత్వంలోకి రాగానే మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీని ముట్టడిరచారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేశారు. చాంద్రాయన్ గుట్టతో సహా సుమారు 12 పోలీస్టేషన్లలో 1800 మంది సర్పంచులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారిని వెంటనే విడుదల చేసి, వారి పెండింగ్ బిల్లులను విడదల చేయాలని బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. హామీఇచ్చి కాంగ్రెస్ మాజీ సర్పంచులను మోసం చేసిందేకాక ఇదేంటని నిరసన తెలిపితే అరెస్ట్‌లు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

### రైతులకు ఉపయోగపడేలా

## యార్డులు తీర్చిదిద్దుతాం..

- మార్కెటింగ్ శాఖ కమిషనర్ యం.విజయ సునీత

మహానాడు, తెనాలి:

తెనాలిలోని మార్కెట్ యార్డును వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం.విజయ సునీత శుక్రవారం పరిశీలించారు. నిమ్మ రైతులతో మాట్లాడిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సౌకర్యం, లైటింగ్, పలు సమస్యలు రైతులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.



ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి తదితర అంశాలపై అధికారులతో కమిషనర్ చర్చించారు. రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొచ్చిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మార్కెట్ యార్డ్‌ను రైతులకు ప్రయోజనం కరంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

మహానాడు, నరసరావుపేట:

జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ దలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు మహిళా కాలేజీ ఆధ్వర్యంలో వంద అడుగుల జాతీయ జెండా ర్యాలీ ఏర్పాటు చేశారు. పి.ఎస్.సీ కాలేజీ నుంచి గడియార స్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. దేశానికి పింగళి వెంకయ్య అందించిన సేవలను కొనియాడారు. బాల్యం



నుంచే దేశం కోసం అడుగులు వేసిన పింగళి వెంకయ్య మన ప్రాంతం వారు అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామన్నారు.అ ంతటి దేశ భక్తి కలిగిన వ్యక్తి జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ శేషగిరిరావు, డైరెక్టర్ శ్రావ్య, కపిలవాయి విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 108 దేశాల్లో 13 లక్షల మంది భారతీయులు

(వెంకట్, న్యూఢిల్లీ)

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతోందని కేంద్రం వెల్లడించింది. 2024 లో ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. 13 లక్షల మంది విద్యార్థులు 108 దేశాల్లో చదువుతున్నట్లు తెలిపింది. 13,35,878 మంది ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని తెలిపింది. ఇందులో కెనడాలో 4,27,000, అమెరికాలో 3,37,630, చైనాలో 8,580, ఉక్రెయిన్ లో 2,510, ఇజ్రాయెల్ లో 900, పాకిస్థాన్ లో 14 మంది, గ్రీసులో 8 మంది ఉన్నారని పేర్కొంది.

# ఉద్యోగులు, పెన్షనర్లకూ చంద్రబాబు మొండిచేయి

- పీఆర్‌సీ ఊసే ఎత్తడం లేదు. మధ్యంతర భృతి లేదు
- పెన్షనర్లకు గత బకాయిలు కూడా చెల్లించడం లేదు
- హామీ ఇచ్చినట్లు పెన్షనర్ల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ఏపీఎన్‌జీవో మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ సలహాదారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి



తాడేపల్లి,మహానాడు:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగస్తులకు మేలు చేస్తామని, ఎన్నికల ముందు హామీ ఇచ్చారని.. కానీ ఇప్పుడు చంద్రబాబు మాటలు ఆ హామీల అమలుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ఏపీఎన్‌జీవో సంఘం మాజీ అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ సలహాదారు ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని ప్రచారం చేస్తూ.. గత ప్రభుత్వంపై ఆయన బురద చల్లుతున్నారని తెలిపారు.

తాము అధికారంలోకి వస్తే, ఉద్యోగులకు పీఆర్‌సీ, మధ్యంతర భృతి (ఐఆర్) ఇస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి.. దాదాపు రెండు నెలలు గడుస్తున్నా, ఆ ఊసే ఎత్తడం లేదని ఆయన తెలిపారు.

అదే గతంలో జగన్‌గారు బాధ్యతలు చేపట్టగానే 27 శాతం ఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు.

ఇంకా ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు చాలా ఉన్నాయన్న ఆయన.. జీపీఎఫ్, సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, మెడికల్ రీఇంబర్స్‌మెంట్, ఏపీజీఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, లాస్ట్ పీఆర్సీ ఏరియర్స్ ఇవ్వాల్సి ఉందని.. ఇంకా రాష్ట్రంలోని దాదాపు 3.8 లక్షల పెన్ష నర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సి ఉందని ప్రస్తావిం చారు. నిజానికి ఇవన్నీ మేనిఫెస్టో అంశాలని చెప్పారు.

వలంటీర్లను కొనసాగిస్తామని, వారికి రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల ముందు ఉగాది పండగ రోజు ప్రకటించిన చంద్రబాబు, అధికారంలోకి రాగానే.. దాదాపు 2.5 లక్షల మంది వలంటీర్లను రోడ్డున పడేశారని, వారికి రెండు నెలలుగా ఆ వేత నాలు కూడా చెల్లించడం లేదని ఆక్షేపించారు.

కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయాల ఉద్యోగులు 1.20 లక్షల మంది.. పోలీసులు అందరూ కలిపి దాదాపు 3 లక్షల మంది ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)లో ఉండగా.. దాన్ని సమీక్షించి అందరికీ ఆమోదయోగ్యమైన పెన్షన్ స్కీమ్ తీసుకొస్తామని కూడా టీడీపీ కూటమి మాట ఇచ్చి, మేనిఫెస్టోలో పెట్టిందని చంద్రశేఖర్‌రెడ్డి చెప్పారు.

అదే ఇప్పుడు గ్యారెంటీడ్ పెన్షన్ పథకం (జీపీఎస్)పై గెజిట్ నోటిఫికేషన్ రాగానే.. మాట మార్చిన ప్రభుత్వం.. అది తమకు తెలియదని, రద్దు చేస్తామని, కారకులపై చర్య తీసుకుంటామని చెప్పడం దారుణమని ఆయన తేల్చి చెప్పారు. అలాగే పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)పై ప్రభుత్వ విధానంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల భృతి వెంటనే అమలు చేయాలని, ఏటా 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకుంటూ వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఔట్‌సోర్సింగ్, అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పుడు రాజకీయ కక్షతో వారిని వేధిస్తున్నారని.. వారితో పాటు, మెప్మా ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆక్షేపించారు. తక్షణమే వేధింపులు ఆపి వారికి మేలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

గత ప్రభుత్వం 4 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించిందని గుర్తు చేసిన ఏపీఎన్జీఓ సంఘం మాజీ అధ్యక్షుడు, మిగిలిన దాదాపు 7 వేల మంది సర్వీస్ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

# దానం నాగేందర్ వీధి రౌడీ

- మాతృమూర్తులను కించపరిచేలా మాట్లాడిన దానంపై స్పీకర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:

ఎమ్మెల్యే దానం నాగేందర్ నిండు శాసనసభలో వీధి రౌడీలా వ్యవహరించిన తీరు జుగుప్సాకరమని మాజి మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయ అవగాహన లేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారనీ,సభా మర్యాదలను, సభా గౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ మంట గలిపిందనీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. యథా రాజా తథా ప్రజా అన్నట్టు ముఖ్యమంత్రి ప్రవర్తనకు ఏ మాత్రం తగ్గకుండా వారి ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు.

నిన్న బిఆర్ఎస్ పార్టీ మహిళ శాసన సభ్యులను ముఖ్యమంత్రి, ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలపై శాసన సభలో దానం నాగేందర్ పరుష పదజాలంతో తులనాడటం విచారకరమన్నారు. శాసన సభలో దానం నాగేందర్ మాట్లాడిన భాష... రౌడి షీటర్‌లా సభ్య సమాజం తల దించుకునేలా ఉంది. శాసన సభ అంటే ప్రజల్లో ఏహ్యాభావం కలిగేలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారు, ప్రజా సమస్యలు పరిష్కరించే దేవాలయాన్ని బూతు మాటలు మాట్లాడే సభగా కాంగ్రెస్ వాళ్ళ మార్చేశారనీ ఎమ్మెల్యే వేముల ధ్వజమెత్తారు.

ఎమ్మెల్యే దానం నాగేందర్ పై శాసన సభాపతివెంటనే



చర్యలు తీసుకోవాలనీ,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రోడ్లపై నీళ్లు నిలవకుండా హార్వెస్టింగ్ వెల్ డిజైన్

- వర్షాలు పడినపుడు ఫిజికల్ పోలీసింగ్ ఉండేలా చర్యలు
- 55 కి.మీ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు
- లండన్ ఐ లాంటి టవర్ ను మిరాలం చెరువులో నిర్మిస్తాం
- గతంలో పాన్ డబ్బాలో గంజాయి దొరికే పరిస్థితి
- 80 వేల పుస్తకాల నాలెడ్జ్‌తో మీరు కట్టిన మేడిగడ్డ మేడిపండు అయింది
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్,మహానాడు:

చారిత్రక కట్టడాలతో హైదరాబాద్ అద్భుత నగరంగా విలసిల్లింది. నగరం విస్తరిస్తోంది.రాబోయే వందేళ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని హైడ్రాను ఏర్పాటు చేస్తున్నాం. నగరంలో చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. ఆక్రమణలను నియంత్రించే బాధ్యత కూడా హైడ్రా తీసుకోనుంది.

గతంలో గంటకు 2సెం.మీ వర్షాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌లో డ్రైనేజ్ వ్యవస్థ డిజైన్ చేశారు. వాతావరణ మార్పులతో కుంభవృష్టి కురుస్తే వరదలు వస్తున్నాయి. సమస్యల శాశ్వత పరిష్కారానికి హైడ్రాను ఏర్పాటుచేస్తున్నాం. నాళాలు ఆక్రమణ చేయాలంటేనే గుండెల్లో గుబులు పుట్టాలి. అలాంటి వ్యవస్థను తీసుకు వస్తాం.

హైదరాబాద్ నగర ప్రజల ఇబ్బందులు తొలగించాలని ప్రణాళికలు రచిస్తున్నాం. హైదరాబాద్ నగరానికి కాంగ్రెస్ 1965లో మంజీరా జలాలు, 1982 సింగూరు జలాలు, 2004 లో కృష్ణా ఫేజ్-1, 2008 కృష్ణా ఫేజ్-2 ద్వారా కాంగ్రెస్ తాగు నీరు అందించింది. 2014లో కృష్ణా ఫేజ్-3 90శాతం పనులు కాంగ్రెస్ పూర్తి చేసింది. కానీ 2015లో తామే తెచ్చినట్లు టీఆరెస్ నేతలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తామే చేసినట్లు చెప్పుకున్నారు.

భిన్నాభిప్రాయాలున్నా చంద్రబాబు, వైఎస్ ఆర్ నగరం అభివృద్ధికి కృషి చేశారు. ఒక మంచి ప్రణాళికతో



హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. అత్యధిక వర్షాలు పడినపుడు రోడ్లపై నీళ్లు నిలవకుండా హార్వెస్టింగ్ వెల్ డిజైన్ చేయాలని మేం అధికారులకు సూచించాం. 141 ప్రాంతాలను గుర్తించి డిజాస్టర్ మేనేజ్ మెంట్ సిబ్బందిని అప్రమత్తం చేసేలా చర్యలు చేపట్టాం. వర్షాలు పడినపుడు ఫిజికల్ పోలీసింగ్ ఉండేలా చర్యలు తీసుకున్నాం..

బీఆరెస్ నేతలు మాట్లాడితే హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆరెస్ పాలనలో సింగరేణి కాలనీలో గంజాయి మత్తులో ఆడబిడ్డను రేప్ చేస్తే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. దిశ అత్యాచార ఘటనలో ఆ కుటుంబాన్ని కనీసం పరామర్శించ లేదు. మొయినాబాద్ దగ్గర టీఆరెస్ నాయకుడు రేప్, మర్డర్ చేస్తే చర్యలు శూన్యం. వాళ్ల హయాంలో ఇంత జరిగితే అబద్ధాల ప్రాతిపదికన మాపై ప్రాపగండా చేస్తున్నారు.

గతంలో పాన్ డబ్బాలో గంజాయి దొరికే పరిస్థితి.. ఇవాళ గంజాయి అమ్మలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చాం.. గొప్ప ఆలోచనతో సమాజానికి విస్తృత సేవలు అందించేందుకు హైడ్రాను తీసుకొచ్చాం. నగరానికి అద్భుతమైన బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. 55 కి.మీ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు చేపట్టనున్నాం.లక్ష 50వేల కోట్లకు అంచనాలు పెంచారని కెటీఆర్ అంటుండు..

మీ హయాంలో కాళేశ్వరం కడితిరి.. కూలిపోయింది. కానీ మేం పని మొదలు పెట్టకముందే ఆయన డీపీఆర్ అడుగుతున్నారు. ఎందుకు... కాంట్రాక్టర్లతో మాట్లాడుకుని కమీషన్లు దండుకునేందుకా? మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. మూసీ రివర్ ఫ్రంట్‌లో ఆక్రమణలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నాం. త్వరలోనే సాంకేతిక నిపుణులతో కూడిన కన్సల్టెంట్‌ను నియమిస్తాం.. మేం ఏమీ 80వేల పుస్తకాలు చదివినం అని చెప్పుకోవడంలేదు. 80 వేల పుస్తకాల నాలెడ్జ్ తో మీరు కట్టిన మేడిగడ్డ మేడిపండు అయింది. అప్పుడే ఏదో జరిగిపోయినట్టు ఎందుకు వాళ్లకు ఇంత బాధ. పదేళ్లు వాళ్లు పరిపాలించారు. పది నెలలు కాకముందే మాపై ఎందుకింత ఆక్రోశం? 200 సంవత్సరాలు ఏలిన నిజాం నవాబులే ప్రజాస్వామ్యానికి తలొగ్గారు.పదేళ్లు ఏలిన మీరెంత? ప్రజల ఆమోదం ఉంటే నాయకులు అవుతారు తప్ప, ఎదుటి వారిని అవహేళన చేస్తే కాదు.

మిషన్ భగీరథ ద్వారా గజ్వేల్ కు నీళ్లు ఇచ్చామని చెబుతున్న కేటీఆర్ కు నేను సవాల్ విసురుతున్నా. కాంగ్రెస్ వేసిన శ్రీపాద ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ వచ్చే నీటినే మధ్యలో పైప్ లైన్ ద్వారా గజ్వేల్ కు అందించారు. నీ గజ్వేల్ కు ఇచ్చే నీళ్లు కూడా కాంగ్రెస్ తెచ్చిన ప్రాజెక్టు నుంచి ఇచ్చినవే.హైదరాబాద్ నగర అభివృద్ధికి అందరి సలహాలు తీసుకోవాలన్నదే మా ఆలోచన.మిరాలం చెరువుపై 2.6కి.మీ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మిస్తాం. లండన్ ఐ లాంటి టవర్ ను మిరాలం చెరువులో నిర్మిస్తాం. నిజమైన హైదరాబాద్ నిజమైన అభివృద్ధికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది..

గత ప్రభుత్వంవారి విలాసవంతమైన జీవితం కోసం ప్రగతి భవన్, ఆఫీసు కోసం సచివాలయం నిర్మించింది తప్ప ప్రజల కోసం వాళ్లు చేసిందేం లేదు. సచివాలయంలో ఉన్న ఆలయానికి వందల ఏళ్ల చరిత్ర ఉంది. వాళ్ల సెంటిమెంట్ కోసం ప్రజల సెంటిమెంట్ ను ఫణంగా పెడితే ఏమైంది? దిక్కులేని పరిస్థితి వచ్చింది.

రాష్ట్ర అభివృద్ధికి కలసి పనిచేద్దామని చెప్పినా కిషన్ రెడ్డి ముందుకు రాలేదు. ఆయన పాత మిత్రుడికి కోపం వస్తుందని ముందుకు రావడంలేదేమో?

బీజేపీ ఎమ్మెల్యేలు అంతా కలిసి రండి.. మన రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధులను తెచ్చుకుందాం. రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం.

09
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు

- టీడీపీ ఎస్సీ సెల్ నేత కోడూరి అఖిల్ హర్షం



విజయవాడ,మహానాడు:

ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్న న్యాయస్థానం చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును వెల్లడించింది. ఎస్సీల వర్గీకరణకు చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. ఈ తీర్పు పై టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోడూరు అఖిల్ హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మాల ఉప కులానికి ఎక్కువ లబ్ధి చేకూరుతుందని.. మాదిగలు నష్టపోతున్నారంటూ ఉమ్మడి రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలంతా పోరుబాట పట్టారు. 1994లో మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితిని స్థాపించి ఉద్యమించారు.

పాత ప్రకాశం జిల్లా ఈదుమూడి నుంచి వర్గీకరణ కోసం పోరాటాన్ని ప్రారంభించారు. మందకృష్ణ పోరాటానికి టీడీపీ అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు అండగా నిలిచారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని 1997లో హామీ ఇచ్చారు. దీంతో చంద్రబాబు నిర్ణయాన్ని మాల మహానాడు వ్యతిరేకించి.. టీడీపీ నిర్ణయంపై నిరసనలు చేపట్టింది. అయినప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలో వర్గీకరణను అమలు చేశారు.

దీనిపై ఎస్సీల్లో మరో వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉమ్మడి ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలును వ్యతిరేకిస్తూ మాలమహానాడు ఏపీ హైకోర్టును ఆశ్రయించింది దీంతో రిజర్వేషన్లలో వర్గీకరణ రద్దు చేశారు. దీనిపై వివాదం సుప్రీం కోర్టును చేరింది. అప్పట్లో ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం మాలలకు అనుకూలంగా తీర్పునిస్తూ ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీల్లేదని పేర్కొంది.

2004 తీర్పు నేపథ్యంలో అప్పటినుంచి ఎస్సీ వర్గీకరణపై వివాదం కొనసాగుతూ వస్తోంది.. ఎన్నికల ప్రచా సభలో ఎస్సీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామని ప్రధామంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లో ప్రకటించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. చివరకు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాల దేనంటూ సుప్రీం కోర్టు వెల్లడించడంతో ఈ సమస్య ఒక దారికి వచ్చింది.

# హోంగార్డు కాదు.. సైకో

- ఈ చిత్రహింసలు భరించలేం
- చచ్చిపోవాలనిపిస్తోంది
- కోమాళ్లపూడి దంపతుల ఆక్రోశం



(బహదూర్)

పోలీసన్నలకు విజ్ఞప్తి. ఒక హోంగార్డుకు ఇంత బలం ఎక్కడిదో? తన సహచర కుటుంబం ఆధీనంలో స్థలాన్ని స్వాధీనం చేసుకోవటానికి.. ఏకంగా సైకో అవతారం ఎత్తటం ఎంత వరకూ సబబు? అధికారులు అతడికే మద్దతు ఎందుకు ఇస్తున్నారు? నిజంగా.. చట్టప్రకారం న్యాయం అతడి పక్కనే ఉంటే.. సాయం చేయటంలో ఎలాంటి అభ్యంతరం లేదు. కేవలం హోంగార్డుగానే ఇంతగా అరాచకం సృష్టించాలా?

ఒకసారి కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం , గొల్లగూడెం లోని కొమ్మాళ్ళ పూడి ప్రాంతానికి చెందిన అముదాలపల్లి శ్రీను అనే అనామకుడు తన భార్య పిల్లలతో న్యాయం కోసం కలెక్టర్ ను ఎందుకు ఆశ్రయించాడు ? అతడే అబద్ధపు ఆరోపణలు చేస్తే... పోలీసులు అసలు సహించరు. ఆ విషయం అందరికీ తెలిసిందే. కడకు ఎక్కడికి వెళ్ళినా తమకు న్యాయం జరగలేదని తన కుటుంబ సభ్యులకు, తనకూ హోమ్ గార్డుతో ప్రాణహాని ఉందని మొరపెట్టుకునే పరిస్థితిని ఎందుకు పరిశీలించరు.

ఈ హోంగార్డు నిత్యం తమను ఏదో ఒక రకంగా వేధిస్తున్నాడని కనీసం కడుపునిండా భోజనం చేయలేని దీన స్థితిలో ఉన్నామని ఆ దంపతులు ఆక్రోశం వెళ్లగక్కు తున్నారు. సరిహద్దులోని వచ్చి మరీ గేదె పేడ విసురుతున్నాడట. దుర్భాష లాడుతున్నాడట. మమల్ని వదిలేయమని ప్రాధేయ పడుతున్న తగ్గటం లేదట. ఊరు విడిచి వెళ్లాలని బెదిరిస్తున్నాడట. పోలీసు అధికారుల చుట్టూ తిరిగినా కరుణించటం లేదట. ఏ ఒక్కరూ పట్టించుకోవట్లేదని, ఆదుకోవట్లేదని, ఈ దంపతులు అల్లాడిపోతున్నారు. ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని ఘోషిస్తున్నారు. కనీసం ఈ ఘోషకు స్పందించక పోతే.. అధికారులపై ప్రజల్లో వ్యతిరేక భావం పెరగటం ఖాయం.

# వల్లభనేని వంశీని అరెస్ట్ చేయలేదు

- కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్

విజయవాడ,మహానాడు:

హైదరాబాద్ నుండి గన్నవరం లోని తన ఇంటికి వచ్చిన వంశీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు అని వార్తలు రావడంతో అలాంటిది ఏం లేదు కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్ మీడియాకు తెలిపారు. అయితే గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి కేసులో వంశీ అనుచరులను ఇద్దరిని అరెస్ట్ చేయునట్లు ఎస్పీ తెలిపారు.వంశీ అనుచరులైన రమేష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ కోర్టు విధించింది.

ఇక మరో అనుచరుడు, రౌడీ షీటర్ యూసఫ్ పఠాన్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేసారు. అతడిని రేపు కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం వల్లభనేని వంశీ హైదరాబాద్ లో ఉన్నాడా? లేదా ఆంధ్రాలో ఉన్నాడా అనే సమాచారం పోలీసుల వద్ద లేనట్టు తెలుస్తుంది.

# ఫలించిన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కృషి

- త్వరలో మల్లవల్లి అశోక్ లేలాండ్ ప్లాంట్ పునఃప్రారంభం
- అంగీకారం తెలిపిన అశోక్ లేలాండ్ చైర్మన్ ధీరజ్ జి. హిందూజ



విజయవాడ,మహానాడు:

గత ప్రభుత్వ నిరంకుశ పరిపాలనకి విసిగిపోయి, వారి విధానాలతో ఫ్యాక్టరీ నడపలేక మూసివేసిన అశోక్ లేలాండ్ సంస్థ కృష్ణజిల్లా బాపులపాడు మండలంలోని మల్లవల్లిలో తయారీ ప్లాంట్‌ను పునః ప్రారంభించేందుకు సిద్ధమవుతుంది.

2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూసివేసిన ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, 2024 జూలై 29వ తేదీ అశోక్ లేలాండ్ కంపెనీ చైర్మన్ ధీరజ్ జి.హిందూజకి లేఖ రాయటం జరిగింది.

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటంతో ఎపిను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషి వివరించటం జరిగింది. ప్లాంట్ ప్రారంభిస్తే దాదాపు 5 వేల మంది నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశం దొరుకుతుందని వివరించారు. ఎంపి కేశినేని శివనాథ్ లేఖకు ఆ కంపెనీ చైర్మన్ ధీరజ్ జి. హిందూజ సానుకూలంగా బదులిచ్చారు.

మల్లవల్లి ప్లాంట్‌లో తమ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్ తయారు చేయడం లక్ష్యమని తెలియజేశారు. ప్లాంట్‌లో కార్యకలపాలు మొదలుపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరం అవుతుందన్నారు. ఈ విషయంలో సహకరించాలని ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు.

ఈ విషయం పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ తో సంస్థ మేనేజ్మెంట్ టీమ్ కలుస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ప్లాంట్‌ను పునరుద్ధరించడానికి, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మద్దతు ఇవ్వడానికి ఆసక్తి గా వున్నట్లు తెలిపారు.



## మిస్ యూనివర్స్-ఇండియాకు అర్హత సాధించిన

# కుప్పం యువతికి సీఎం అభినందన

అమరావతి,మహానాడు:

మిస్ యూనివర్స్–ఇండియాకు ఏపీ నుండి అర్హత సాధించిన చందన జయరాం అనే యువతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శుక్రవారం సచివాలయంలో కలిశారు. కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, ఎం.కె.పురంనకు చెందిన చందనా జయరాం ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో మిస్ యూనివర్స్ ఇండియాకు రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. ముంబైలో జరిగే మిస్ యూనివర్స్ ఇండియా పోటీల్లో ఏపీ నుండి చందనా పాల్గొనున్నారు.

కుప్పం నుంచి చందనా జయరాం మిస్ యూనివర్స్–ఇండియా పోటీలకు అర్హత సాధించడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు.

## శ్రీవారి హుండీ సొమ్మును దొంగిలించిన

# దొంగతో కుమ్మక్కైన మాజీ ఈవో, మాజీ ఎస్పీ, సి.ఐ.లు

- దొంగ ఆస్తులను వాటాలు పంచుకున్న పోలీస్ అధికారులు
- వెంకన్న కొలువులో వెలగ పెట్టిన అధర్మం
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాస్

గత ఐదేళ్ల వైసిపి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక సంస్థ లో జరిగిన అక్రమాలు, అధర్మాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అక్రమార్కుల పాపం పండిపోవడంతో సాక్షాత్తు తిరుమల వెంకన్న ఈ అక్రమాలను ఇలా వెలుగులోకి తెస్తున్నారని భావిస్తున్నారు.

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు ఎంతో భక్తితో వేసిన కోట్లాది రూపాయల విదేశీ కరెన్సీ నోట్ల కానుకలు దొంగతనానికి గురై వాటిని ఆస్తుల రూపంలో కూడబెట్టుకున్న ఒక నేరస్తుడి నుండి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా ఆ దొంగతోనే కుమ్ముక్కై సంస్థ పరువు పోతుందనే సాకుతో అతని ఆస్తులను టీటీడీకి విరాళంగా కొంత ఇప్పించి, మరికొంత దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న విధంగా అప్పట్లో ఈవో గా పని చేసిన ఆధర్మాధికారి, ఎస్పీ స్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారి, సీఐ స్థాయి పోలీస్ అధికారులు కొన్ని ఆస్తులను నేరస్తుడి నుండి తమకు మళ్ళించుకోవడం చూస్తుంటే ఇలాంటి క్రిమినల్స్ ను ఏమనాలో.?.. తిరుమలేశుడు ఇంతకాలం ఎందుకు కళ్ళు మూసుకుని ఉన్నాడో కూడా అర్థం కావడం లేదు.

శాసనమండలిలో సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ అంశంపై సభలో వివరణ ఇస్తూ, సంఘటనలోని పూర్వపరాలను విచారించి, తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసిన విదేశీ కరెన్సీ నోట్లు కానుకలు పరకామణిలో లెక్కింపు కార్యక్రమంలో దొంగతనానికి పాల్పడిన పెద్ద జీయర్ మఠానికి సంబంధించిన రవికుమార్ అనే వ్యక్తి పైన, ఈ సంఘటనను పక్కదారి పట్టించిన అప్పటి ఈవో అధర్మారెడ్డి పైన, అప్పటి ఎస్పీ, సిఐలపైన, అవినీతికి అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఇంతకాలం ఈ సంఘటనను బయట ప్రపంచానికి తెలియకుండా ఎందుకు తొక్కి పెట్టారో కూడా అప్పటి పాలకమండలి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం.

తిరుమల కొండపై సంచలనం కలిగించిన ఈ



కుంభకోణం అధర్మ పాపపు కార్యక్రమాల వెనుక వివరాలను ఒకసారి పరిశీలిస్తే... తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసే కానుకల ద్వారా ప్రతినిత్యం నాలుగు కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. శ్రీవారి ఆలయ వ్యవహారాల సాంప్రదాయాలను పర్యవేక్షించే ఆలయ పెద్దగా పెద్ద జీయర్ స్వామి వ్యవహరిస్తుంటారు.

ఆయన వద్ద శిష్యరికం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణిలో హుండి కానుకలను లెక్కిస్తుంటారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం పెద్ద జీయర్ స్వామీజీ కి చెందిన వారిని ఆలయం లోపలికి వెలుపలికి వచ్చే సమయంలో పెద్దగా తనిఖీ చేయడం జరగదు. కానీ ఓ రోజు అనుకోకుండా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పరకామణికి వెళ్లి వస్తున్న రవికుమార్ ను ఆకస్మికంగా వెలుపలికి వెళుతుండగా తనిఖీ చేశారు.

దీంతో ఆయన వద్ద అనూహ్యంగా మలమూత్ర విసర్జన ప్రదేశంలో దాచి ఉంచుకొని దొంగతనంగా తీసుకెళ్తున్న విదేశీ యూఎస్ డాలర్లు భారీ ఎత్తున బయటపడ్డాయి.

ఆశ్చర్యపోయిన టిటిడి విజిలెన్స్ అధికారులు మొత్తం కూపీ లాగారు. ఇంతకాలం రవికుమార్‌ను తనిఖీ చేయక పోవడం ఎంత పెద్ద తప్పిదమో తెలుసుకుని ఆలోచనలో పడ్డారు. గత 20 ఏళ్లుగా పరకామణిలో కానుకలను లెక్కింపు చేస్తున్న రవికుమార్ ప్రతిరోజు ఇలా మలమూత్ర విసర్జన ప్రాంతంలో సీసీ కెమెరాలకు ఒక సైతం దొరకకుండా యూఎస్ డాలర్లు, విదేశీ కరెన్సీ మాత్రమే దొంగతనంగా తీసుకెళ్తుండేవాడు.

మలమూత్ర విసర్జన ప్రాంతంలో ఇలా విదేశీ కరెన్సీని దొంగతనం చేసేందుకు కోసమే చెన్నైలో ఒక ఆసుపత్రిలో మలమూత్ర విసర్జన ప్రాంతంలో విదేశీ కరెన్సీని దాచి ఉంచేందుకు ప్రత్యేకంగా సర్జరీ చేసి ఏర్పాట్లు కూడా చేసుకున్నారని తెలిస్తే మరింత ఆశ్చర్యం కలిగించక మానదు.

కానీ ఇది వాస్తవం అని తేలింది. ఇలా విదేశీ కరెన్సీ ని యదేచ్చగా అందరి కళ్ళు కప్పి దొంగతనం చేస్తూ రవికుమార్ దాదాపు 150 కోట్లకు పైగా విలువచేసే ఆస్తులు

అపార్ట్మెంట్లు, ప్లాట్లు, స్థలాలు, ఆభరణాలు, తదితర ఆస్తులు, కూడబెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

జూలై 2022లో బయటపడిన ఈ అక్రమ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నొక్కి పెట్టేందుకు అప్పటి ఈవో, ఎస్పీ, తిరుమలలో పనిచేసే ఒక సీఐ రంగంలోకి దిగారు. వ్యవహారం బయటకు పడకుండా కొంతకాలం నొక్కి పెట్టారు.

శ్రీవారి సొమ్మును నొక్కేసిన నిందితుడు రవికుమార్ వద్దనుండి ఆస్తులను జప్తు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అతనికి శిక్షపడేలా చేసి దేవుడికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాల్సిన అధికారులు టీటీడీ సంస్థ పరువు బజారున పడుతుందని చిన్న సాకు చూపించి తెర వెనుక భారీ ఎత్తున అక్రమాలకు తెగబడ్డారు.

అతని ఆస్తులు అన్ని లెక్క కట్టారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి స్వయంగా నిందితుడు రవికుమార్ విరాళంగా ఇస్తున్నట్లుగా సృష్టించి కొన్ని ఆస్తులను టిటిడి సంస్థ పేరిట రాయించారు. నిందితుడు రవికుమార్ పేరిట ఉన్న మరికొన్ని ఆస్తులను పోలీస్ అధికారులు తమ బంధువుల పేరిట రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ఇదే విషయాన్ని అప్పట్లో నిందితుడు రవికుమార్ కూడా పోలీసులు తమను విచారణ పేరిట వేధిస్తున్నారని ఆరోపణలు చేయడం గమనార్హం. కానీ ఈ విషయాన్ని నిందితుడి ఆరోపణలుగా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు.

కానీ తెర వెనుక సూత్రధారులు మాత్రం నిందితుడైన రవికుమార్‌ను అన్ని విధాల పీల్చి పిప్పి చేశారు. ఇంత పెద్ద సంఘటనపై మళ్లీ భవిష్యత్తులో సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందనే దూర ఆలోచనతో రవి కుమార్ పై తేలికపాటి చిన్న పెట్టీ కేసు పెట్టారు. ఆ కేసును కూడా లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించేశారు.

రవికుమార్‌కు చెందిన ఆస్తులను టిటిడి పేరిట రాయించుకున్న సందర్భంలో మాత్రం ఆయన ఆస్తులు టీటీడీకి విరాళం ఇస్తున్నట్లుగా పాలకమండలిలో ఒక తీర్మానం కూడా ఆమోదించారు. అయితే ఈ తీర్మానాన్ని మీడియాకు వెల్లడించకుండా రహస్యంగా అలాగే ఉంచేశారు. దొంగతనం చేసిన దొంగను కాపాడేందుకు తాము దొంగలుగా మారి దొంగకు చెందిన ఆస్తులు పంచుకుని తప్పుల మీద తప్పులు చేసిన అధికారులు రెడ్ హ్యాండెడ్ గా

సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి ఇప్పుడు దొరికి పోయారు.

ఎస్సీ వర్గీకరరణకు సర్వోన్నత న్యాయంఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. బిజెపి వర్గీకరణ కోసం బిజెపి చాలా సంవత్సరాలుగా పోరాడుతున్న విషయం వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024



## చంద్రబాబు ఆలోచనలను
# వైఎస్ అమలు చేశారు

- సీఎం రేవంత్

హైదరాబాద్,మహానాడు: వైఎస్–చంద్రబాబుకు రాజకీయపరంగా భిన్నాభిప్రాయా లుండేవని, అయినా చంద్రబాబు హైదరాబాద్ కోసం చేసిన ఆలోచనలను వైఎస్ విస్తరించి అమలు చేశారని సీఎం రేవంత్ అన్నారు. "హైదరాబాద్ కోసం మణిహారంలాంటి ఔటర్ రింగ్ రోడ్డును వైఎస్ నిర్మిస్తే దాన్ని తాకట్టుపెట్టి, పారిపోయిన సన్నాసులు 'కాంగ్రెస్ ఏం చేసిందని' ప్రశ్నిస్తారా?" అని అసెంబ్లీలో రేవంత్ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు.



# వయనాడ్ విలయం..

- ఇంకా మట్టిలోనే మృతదేహాలు

వయనాడ్: కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తాజాగా మృతుల సంఖ్య 289కి చేరుకుంది. శిథిలాలను తీస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. అక్కడి హృదయ విదారక పరిస్థితులతో కలత చెందుతున్నట్లు శవ పరీక్షలు చేస్తున్న వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఛిద్రమైన మృతదేహాలకు పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నట్లు ఓ ప్రభుత్వ వైద్యురాలు చెప్పడం అక్కడి పరిస్థితులను చూపిస్తోంది.

# ఎంఐజి లేఔట్‌ను పరిశీలించిన మంత్రి మండిపల్లి

రాయచోటి, మహానాడు:

మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్మిస్తున్న ఎంఐజి లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఎంఐజి లేఔట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మందడిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మిస్తున్న ఎంఐజి లేఔట్ లో పనులు త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాయచోటి పట్టణ పరిసర ప్రాంతం దిగువ అబ్బవరం దగ్గర నిర్మిస్తున్న ఎం ఐ జి లేఅవుట్‌కు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పైప్ లైన్, రోడ్లు నిర్మాణం, వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఎంఐజీ లేవుట్‌తో పట్టణ ప్రాంతాల్లోని మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అధికారులు త్వరితగతిన లేఅవుట్ పనులు పూర్తి చేయాలన్నారు.



# క్లీన్ నరసరావుపేట లక్ష్యం

- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట, మహానాడు:

నరసరావుపేట పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడుగులు వేస్తున్నారు. వార్డు సిబ్బందిని, కార్యకర్తల్ని వెంటబెట్టుకుని తిరుగుతూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలోని 6,9,18,27వ వార్డుల్లో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఫాగింగ్ చేపట్టారు. చీపురుపట్టి రోడ్లు ఊడ్చారు. కాలువలు శుభ్రం చేశారు. కాలువల సమీపంలో పెరిగిన పిచ్చి మొక్కల్ని కట్టర్లతో తొలగించారు. దోమల కారణంగానే వ్యాధుల వ్యాప్తి తీవ్రమవుతోందని, దోమలు పెరిగే ప్రాంతాలన్నింటినీ ఫాగింగ్, డీ వార్మింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా చెత్తా చెదారం రూడ్ల పై వేయకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు




ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలంటే అది కేవలం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో మాత్రమే సాధ్యం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని అరవింద బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# క్రీడలకు అత్యంత ప్రాధాన్యం...

- బెస్ట్ పాలసీని తీసుకొస్తాం..
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





హైదరాబాద్, మహానాడు:

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని బడ్జెట్ లో రూ.321 కోట్లు కేటాయించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అసెం బ్లీలో మాట్లాడుతూ చదువులోనే కాదు... క్రీడల్లోరాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుంది.. కుటుంబ గౌరవం పెరుగుతుంది. ఇది నిరూపించెందుకే నిఖత్ జరీన్, సిరాజ్ కు గ్రూప్1 ఉద్యోగాలు ఇచ్చామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకువస్తామని తెలిపారు. హర్యానాలో అత్యధికంగా క్రీడాకా రులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమా వేశాల్లో స్పోర్ట్స్ పాలసీని సభలో ప్రవేశపెడతామని తెలిపారు. మండల కేంద్రాల్లో భూములు అందుబాటులో ఉంటే స్టేడియం నిర్మించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

బాగరికంచెలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని తెలిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించారు.. రాబోయే కొద్దిరోజుల్లోనే ఇందుకు భూమిని కేటాయిస్తాం అని అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు ఒప్పుకుంటే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యానికి సురవరం ప్రతాపరెడ్డి గారి పేరు పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

# హైదరాబాద్ ఏమైనా దానం నాగేందర్ జాగీరా?

- ఈ విధంగా మాట్లాడితే హైదరాబాద్‌కు పెట్టుబడులు ఎలా వస్తాయి?
- జాబ్ క్యాలెండర్ కాస్త జోక్ క్యాలెండర్ అయిపోయింది
- గన్‌పార్క్ వద్ద మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ శాసన సభ దుశ్శాసన సభగా మారింది. ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలకు దక్కే గౌరవం ఇదేనా? నిన్న మహిళ ఎమ్మెల్యేలను అవమానపరిచారు. సభ నాయకుడే మా ఎమ్మెల్యేలను తిట్టేపించే ప్రయత్నం చేస్తున్నాడు.

దానం నాగేందర్ మాట్లాడే భాష... రౌడి షీటర్ మాట్లాడే భాషలా ఉన్నాయి. కన్న తల్లులను అవమానపరిచే విధంగా దానం నాగేందర్ వ్యాఖ్యలు ఉన్నాయి. మాతృత్వం విలువ తెలియని వారు మాత్రమే ఇలా మాట్లాడుతారు. దానం నాగేందర్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలి. మా హయంలో మేము ఎన్నడూ చెయ్యలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో దానం నాగేందర్ ఇలానే మాట్లాడిండు.

జాబ్ క్యాలెండర్ కాస్త జోక్ క్యాలెండర్ అయిపోయింది. వృద్దులకు , మహిళలకు 2500 ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అశోక్ నగర్ లో రాహుల్ గాంధీ మాట్లాడాడు. జాబ్ క్యాలెండర్ పై చర్చకు బయపడింది... చర్చ చెయ్యమంటే చెయ్యకుండా పారిపోయారు. నిరుద్యోగులను మోసం చేసినందుకు నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలి.

కాంగ్రెస్ పార్టీ 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీనీ వదిలిపెట్టం. రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చాడు. కాంగ్రెస్ ద్రోహాన్ని బిఆర్ఎస్ పార్టీ



ఎండగడుతుంది. దానం నాగేందర్ వెంటనే క్షమాపణ చెప్పాలని అక్బరుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. అక్బరుద్దీన్ ఓవైసీకీ ధన్యవాదాలు. హైదరాబాద్ ఏమైనా దానం నాగేందర్ జాగీరా? ఈ విధంగా మాట్లాడితే హైదరాబాద్ కు పెట్టుబడులు ఎలా వస్తాయి.

తెలంగాణ కోసం పుట్టిన పార్టీ. పరిపాలన చేతకాదంటే దేశానికి ఒక దిక్సూచి చూపించాడు కేసీఆర్. జాబ్ క్యాలెండర్ కాస్తా జాబ్ లెస్ క్యాలెండర్ బోగస్ అయింది. శాసన సభ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే.

## ఆరోగ్య పథకాల
# పేర్లు మారుస్తూ మోడీ అంకెల గారడీ

- వైద్య ఆరోగ్య పద్దులో అరకొర కేటాయింపులపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఢిల్లీ,మహానాడు:

యూపీఏ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య పథకాల పేర్లు మారుస్తూ మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అంకెల గారడి చేస్తూ పబ్బం గడుపుతున్నదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్ లో వైద్య ఆరోగ్య పద్దులపై శుక్రవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ పక్షాన ఎంపీ డాక్టర్ కడియం కావ్య చర్చలో పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ పేరిట నెలకొల్పిన పథకం పేదల ఆయుష్షు పెరిగేందుకు ఉపకరించడం లేదని, అరకొర నిధులు వారిని ఆరోగ్యవంతులని చేసేలా లేవని కావ్య అభిప్రాయ పడ్డారు. కేంద్రం కోవిడ్ మేనేజ్మెంట్‌లో అనూహ్య విజయం సాధించిందని జబ్బలు చరుచుకుంటున్న అధికార పార్టీ, సాధారణ ఆరోగ్య రంగంలో చేస్తున్నది ఏమీ లేదని డాక్టర్ కడియం కావ్య ఎద్దేవ చేశారు.

పలు ప్రధాన అంశాలలో వైద్య ఆరోగ్య సేవలను విస్తరింప చేయాలని జరిగిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని వీటి విషయంలో వైద్య ఆరోగ్యశాఖ సరైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీ ప్రధానమని ఈ విషయంలో మరింత వ్యూహాత్మకంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ సూచించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బాలికల ప్రధాన సమస్యల పట్ల ఉన్న చిత్తశుద్ధిని కొనియాడుతూ గతంలో తెలంగాణలో కూడా మెనుస్ట్రవల్ హైజీన్ విషయంలో తమ తండ్రి కడియం శ్రీహరి మంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన చర్యలను ఉదహరించారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల విషయంలో కుటుంబాలు ఇల్లు గుల్ల అవుతాయని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని క్యాన్సర్ నిర్ధారక పరీక్షలు మొదలుకొని నివారణ వరకు చేపట్టే చర్యల్లో రాయితీలు కల్పించాలని డాక్టర్ కడియం కావ్య సూచించారు.



నీట్ పరీక్షపై ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని డాక్టర్ కావ్య దుయ్యబట్టారు. ఇది ఒక ప్రయోగాత్మక లీకేజీకి ఉదాహరణగా ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి లీకేజీ యోజన రూపంలో కూడా పథకాలు వస్తాయేమోనని వ్యంగంగా అన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ లో అంతర్జాతీయ స్థాయిలో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు కడియం కావ్య వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ వైద్య మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 323 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

కాజీపేట కేంద్రంగా గల రైల్వే జంక్షన్ 54 రైల్వే స్టేషన్లకు న్యూక్లియస్‌గా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇక్కడి రైల్వే ఉద్యోగులకు ప్రస్తుతం ఇక్కడ ఉన్న హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు పరిమితంగా ఉన్నాయని ఎంపీ డాక్టర్ కావ్య తెలిపారు. నిన్న ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. వర్గీకరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరు అభినందనీయులని పార్లమెంట్‌లో డాక్టర్ కడియం కావ్య ప్రస్తావించారు.

# వర్గీకరణ ఉద్యమానికి తొలి నుంచీ నా మద్దతు

- మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి,మహానాడు:

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నాం. 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ వేసి దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ పై ముందడుగు వేసిన





పార్టీ తెలుగుదేశం. అన్ని వర్గాలకు న్యాయం జరగాలి. సామాజిక న్యాయం గెలవాలి అనేదే తెలుగుదేశం సిద్ధాంతం. అత్యంత నిరుపేదలకు ఫలాలు అందించేందుకు వర్గీకరణ ఉపయోగపడుతుంది. దళితులు ఐక్యంగా ఉండి...అభివృద్ధి సాధించాలి. ఆర్థికంగా, సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలి. వర్గీకరణ ఉద్యమానికి తనవంతు పూర్తి సహకారం మొదట నుండి అందించానన్నారు. ఉద్యమానికి మద్దతుగా నిలిచిన చిలకా వీరయ్య మాస్టారు, కెకె , చిలకా ఆగస్టస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శాంసన్ కి సన్మానం చేశారు.

# పారిస్ ఒలింపిక్స్ నుంచి సింధు నిష్క్రమణ

పారిస్, మహానాడు :

పారిస్ ఒలింపిక్స్‌లో ఏదొక పతకం సాధిస్తుందని పి.వి సింధుపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఈసారి హ్యాట్రిక్ కొడుతుందని అంతా ఊహించారు. కానీ సింధు ఓడిరది. పోరాడి ఓడిరది. క్వార్టర్స్ చేరు కుండానే ఒలింపిక్స్ నుంచి ఇంటిబాటపట్టింది. గురువారం బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్ లో ఆమె 19–21, 14–21తో చైనా క్రీడాకారిణి హే బిన్ జియావో చేతిలో ఘోరంగా ఓడిరది. తొలిగేమ్ ను గెలిచే ఛాన్స్ సింధు చేజార్చుకుంది. ఆ తర్వాత ముందుకు సాగలేక పొఇంది.మ్యాచ్ ఆరంభంలో 1–5 తేడాతో వెనకబడ్డ సింధు..మళ్లి ఎంత ప్రయత్నించినా..ప్రత్యర్థి ఆమెకు ఆధిక్యం సాధించే ఛాన్స్ ఇవ్వలేదు.

అయితే 19–19 స్కోరుతో సమం కావడంతో సింధకు మంచి ఛాన్స్ లభించింది. కానీ ప్రత్యర్థికి రెండు పాయింట్లు ఇచ్చింది. దీంతో గేమ్ ను కోల్పోవాల్సి వచ్చింది.ఆధిక్యంలోకి




వెళ్లిన ఆనందంలో బిన్ జియావో రెండో గేమ్‌లో సత్తా చాటింది. 13–5తో ఆధిక్యంతో దూసు కెళ్లింది. ఇక సింధు పుంచు కోవడం కష్టంగా మారింది. ప్రత్యర్థి అదే ఊపులో ఆడిరది. ఈ దశలో సింధు మూడు పాయింట్లు సాధించినా.. వెంటనే ప్రత్యర్థి రెండు పాయింట్లు గెలిచి మ్యాచ్ ను సొంతం చేసుకుంది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024

## నీట్ పరీక్షపై సుప్రీంకోర్టు తుది తీర్పు




**న్యూఢిల్లీ, మహానాడు :**
నీట్ -యుజీ పరీక్ష పవిత్రత దెబ్బ తినేలా వ్యవస్థాగత ఉల్లంఘన జరగనందున పరీక్షను రద్దు చేయలేమని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. వచ్చే ఏడాది నిర్లక్ష్యం లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కేంద్రానికి, ఎన్‌టీఏకి మొట్టికాయ లేసింది. నీట్‌లో సంస్కరణలను పరిగణన లోకి తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ పరిధిని పెంచుతున్నట్లు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్, జస్టిస్ జె.బి. పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వివరణాత్మక తీర్పు నిచ్చింది. మరోసారి పరీక్ష నిర్వహించాలన్న పిటిషన్‌ను తిరస్కరిస్తున్నప్పటికీ, పరీక్షలో అవకతవకలు జరిగినందున 44 మంది అభ్యర్థులు కచ్చితమైన మార్కులు సాధించారని చీఫ్ జస్టిస్ ప్రస్తావించారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు నియమించిన ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్‌తో కూడిన కమిటీ సెప్టెంబర్ 30 లోగా నివేదిక సమర్పించాల్సిందిగా గడువు విధించింది. పరీక్షా విధానాన్ని పటిష్టం చేసేందుకు సాంకేతికత పురోగతిని స్వీకరించేలా ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని రూపొందించడాన్ని కె. రాధాకృష్ణన్ కమిటీ పరిశీలించాలని సూచించింది.



ప్రొద్దుటూరు MLA నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైసిపి నుండి తెలుగుదేశంపార్టీలో చేరిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు



రాష్ట్ర శాసనసభలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించిన సందర్భంగా గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుని ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేసిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ లోకేష్ కుమార్ యాదవ్, విద్యార్థి సంఘాల నాయకులు.



కాంగ్రెస్‌లో చేరిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీలు టి .భానుప్రసాద్, ఎం.ఎస్.ప్రభాకర్ రావు,దండే విఠల్,యెగ్గె మల్లేశంలపై అనర్హత వేటు వేయాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి పిటిషన్లు సమర్పించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు



అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన యువ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.



బడ్జెట్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించినందుకు పుష్పగుచ్ఛం అందించి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అభినందిస్తున్న శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## పార్లమెంట్‌లో వరదనీరు

**న్యూఢిల్లీ, మహానాడు:**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనం వరదల్లో చిక్కుకుంది. కొద్దిపాటి వర్షానికే భవనంలో పలికి వర్షపు నీరు చేరి ఇబ్బంది కరంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో వైరలవుతోంది. భవనం పైకప్పు నుంచి కూడా నీరు లీకైన వీడియోను కాంగ్రెస్ నేత మాణిక్కం ఠాగూర్ షేర్ చేశారు. రూ.970 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ భవనాన్ని ఏడాది క్రితం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.




# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

### - ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, మహానాడు :**
పట్టణంలో ప్రజల మౌలిక సదుపాయల కల్పనే ప్రథమ ప్రాధాన్యాలుగా పెట్టుకున్నానని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఉదయం 22 వ వార్డు పరిధిలో హీరో హెూండా షోరూం ఎదురుగా మంచినీటి పైపు ల్కైన్ లీకేజీ పనులను, రిజిస్టర్ ఆఫీసు ముందు ఉన్న సులభ కాంప్లెక్స్‌ను సందర్శించారు. సులభ కాంప్లెక్స్ ద్వారా వచ్చే వ్యర్థాలను మురుగు నీటి కాల్వలోకి పెట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టిడ్కో గృహ సముదాయాన్ని సందర్శించి, మంచినీటి చెరువు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. అనంతరం గణపవరం మంచినీటి చెరువును పరిశీలించడం జరిగింది.



ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ, టిడ్కో గృహాల లబ్దిదారులకు పలు సమస్యలు ఉన్నాయని, నెల రోజుల వ్యవధిలో ప్రభుత్వం నుంచి గృహాల లబ్దిదారులకు సానుకూల నిర్ణయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే నాన్ లే అవుట్ల పేరిట గత 5 సంవత్సరాలలో జరిగిన దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి ధృడమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

లే అవుట్ లు ద్వారా ఇక నుండి స్థిరాస్తి వ్యాపారులు వారి వ్యాపారం స్వేచ్ఛగా చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలకు కూడా లే అవుట్‌లలో ప్లాట్లు కొంటే అనుమతులు కూడా వెంటనే వస్తాయని తెలిపారు. మరింత మెరుగైన శానిటేషన్ పట్టణ వాసులకు అందించి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యంగా సాగుతామని తెలిపారు.

## అమరావతిలో విమానాశ్రయం మంజూరు చేయండి

- జాస్తి వీరాంజనేయులు వినతి

**ఢిల్లీ, మహానాడు:**
అమరావతి రాజధానిలో నూతన విమానాశ్రయాన్ని మంజూరు చేయాలని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయంలో లేఖ అందజేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడిని కలిసి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కోసం భూమి అందుబాటులో ఉందన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయంతో అమరావతికి పెట్టుబడులు సులభంగా వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తప్పకుండా వినతి పత్రాన్ని పరిశీలిస్తానని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.





## వరి విత్తనాలపై 80 శాతం రాయితీ

**అమరావతి, మహానాడు:**
ఏపీ ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. అధిక వర్షాలకు వరి దెబ్బ తిన్న జిల్లాల్లో 80 శాతం రాయితీతో వరి విత్తనాలు సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. ఉభయ గోదావరి, ఏలూరు, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో 6,356 క్వింటాళ్ల విత్తనాలను రైతు సేవా కేంద్రాల వద్ద పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ డ్కెరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. ఈ ప్రాంతాల్లో గత నెల భారీ వర్షాలకు 1,406 హెక్టార్లలో నారు మడులు, 33 వేల హెక్టార్లలో వరి పంట నాశనమైందని అన్నారు.

## వర్గీకరణపై తీర్పు చరిత్రాత్మకం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర కుమార్

**గుంటూరు, మహానాడు:**
ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకమని బీజేపీ జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు సాంఘిక సమ న్యాయం చేసిందన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితమై దేశంలో కులాల మధ్య అసమానతలు కలగజేశారని అన్నారు. ఏద్కెతే నరేంద్ర మోడీ హామీ ఇచ్చారో ఆ హామీని నెరవేర్చారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి తానుచింతల అనిల్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కో- ఆర్డినేటర్ దొడ్డ జార్జి, బీజేపీ జిల్లా కార్యదర్శి కత్తి మేరీ సరోజిని, మేకల లక్ష్మణ్, స్టాలిన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆవుల రామ కోటేశ్వరరావు, పద్మనాభం, దుర్గ బాబు, సాంబిరెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



### తండ్రిని కాపాడేందుకు
## కొడుకు మొసలితో పోరాటం

**పశ్చిమబెంగాల్, మహానాడు:**
పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ 24 పరగణాస్ జిల్లా సుందర్‌బన్ ప్రాంతంలోని సత్యదాస్‌పూర్ గ్రామానికి చెందిన 12 ఏళ్ల చిన్నారి ధ్కెర్య సాహసలు ప్రదర్శించాడు. 2 రోజుల క్రితం అబ్బాసుద్దీన్ షేక్ అనే వ్యక్తి



చేపలు పట్టేందుకు సమీపంలోని నదిలోకి వెళ్లాడు. అకస్మాత్తుగా నది నుండి పెద్ద మొసలి వచ్చి దాడి చేయడంతో.. కొడుకు మొసలితో పోరాడాడు. ఫలితం లేకపోవడంతో గ్రామానికి పరిగెత్తి గ్రామస్థులను తీసుకొచ్చాడు. తిరిగొచ్చేసరికి తన తండ్రి ఆనవాళ్లు అక్కడ కనపడలేదు. ప్రస్తుతం రెస్క్యూ టీమ్ వెతుకుతోంది.

### వెనుకబడిన జిల్లాల్లో
## ప్రకాశాన్ని చేర్చడంపై హర్షం..

**దర్శి, మహానాడు:**
దర్శి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లాని చేర్చటం, అవసరమైన నిధులను మంజూరుకు కృషిచేసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇద్దరు ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జిలతో కలిసి ఢిల్లీ వెళ్లి నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా వెనుకబడిన జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, జిల్లా ఎమ్మె ల్యేలు దామచర్ల జనార్దన్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తదితరులు ఉన్నారు.



### విమానాశ్రయ ఏర్పాటుకు
## భూముల పరిశీలన

**మాచర్ల, మహానాడు:**
మాచర్ల మండలం నాగార్జున సాగర్‌లో పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. ఎన్డీయే ప్రభుత్వం సాగర్‌లో నూతనంగా 1800 ఎకరాలల్లో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన నేపథ్యంలో కలెక్టర్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. కలెక్టర్ సాగర్‌లోని ఫ్లైటెక్ ఏవియేషన్‌కు చేరుకొని ఆ సంస్థ ఎండీ కెప్టెన్ మమతతో చర్చించారు. అనంతరం విమానాశ్రయం ఏర్పాటుకు కావాల్సిన భూములను పరిశీలించారు.



12

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024



# పథకాలు కాదు.. ఫలితాలు కనిపించాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మహిళా శిశు సంక్షేమ శాఖపై సమీక్ష

**అమరావతి, మహానాడు:**
పథకాలు అందించడమే కాదు.. వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో శుక్రవారం సీఎం సమీక్ష చేశారు. మహిళలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల కోసం అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత, మాతా శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్ష చేశారు. 2014లో ప్రవేశపెట్టిన బాలామృతం, అమృత హస్తం, గోరుముద్ద, గిరి గోరుముద్ద, బాల సంజీవని వంటి పథకాల స్థితిగతులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని...అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో 8,311 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 12,496 కేంద్రాలను నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలుపెట్టగా 2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయిని, మరో 2800 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. అయితే గత ఐదు ఏళ్లలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణంపై దృష్టి పెట్టలేదని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం కొత్తగా 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి కేవలం 18 కేంద్రాలను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు. అంగన్వాడీల అప్ గ్రెడేషన్లో కూడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికీ 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేవు అని, 8,455 సెంటర్లలో విద్యుత్తు సదుపాయం లేదని సీఎంకు అధికారులు సమీక్షలో వివరించారు. కేంద్ర నిధులు, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో మంచి ఫలితాలు సాధించేలా సరికొత్త ఆలోచనలతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఏడాదిలోనే ఫలితాలు సాధించే లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. పథకాలు అందించడమే కాదని...వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక, సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై సమీక్ష

**నెల్లూరు, మహానాడు:**
నెల్లూరు ఆర్ అండ్ బీఅతిథి గృహంలో శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆర్.డబ్ల్యు.ఎస్, ఇరిగేషన్ అధికారులతో కలిసి అదానీ కృష్ణపట్నం పోర్టుతో పాటు పామాయిల్ ఫ్యాక్టరీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలకు గతంలో జరిగిన నీటి కేటాయింపులపై చర్చించారు. పరిశ్రమలకు అవసరమైన నీటిని తరలించేందుకు చేపట్టాల్సిన పైపులైను నిర్మాణంపై సమీక్షించారు. అనంతరం ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు.

పొదలకూరులోని చిట్టేపల్లి తిప్ప వద్ద గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెగా వాటర్ ప్లాంటును వినియోగంలోకి తేవడంపై చర్చించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్దేశపూర్వకంగా మూలనపెట్టడంతో శిథిలావస్థకు చేరిన ప్లాంటు, డిస్ట్రిబ్యూటరీ యూనిట్లు, ట్యాంకర్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదశించారు.

## చిత్రకారుడు జెస్టిస్‌కు ప్రతిష్టాత్మక అవార్డు

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ ప్రముఖ జాతీయ చిత్రకారుడు డాక్టర్ వజ్రగిరి జెస్టిస్‌కు జాతీయ కుంచె గురు అవార్డు దక్కింది. కర్ణాటక రాష్ట్ర చిత్రకారుల సమాఖ్య భారతీయ నామఫలక కుంచె కళావిరద సంఘ్న వారు భారత జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకారుల మహాసభలో ఈ అవార్డును ప్రదానం చేశారు. గత బుధవారం ఆయన అవార్డును అందుకున్నారు.



ఈ సందర్భంగా వినుకొండ పట్టణ రాజకీయ ప్రముఖులు కవులు కళాకారులు, పాస్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు, ఆయనను అభినందించారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన U.S. కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్.



అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని కలిసిన టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ గల్ఫ్ కన్వీనర్ బీఎం వినోద్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన నేతలు.

2023 , డిసెంబర్ 7 తర్వాత గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఐదు లక్షల సాయం చేయాలని విజ్ఞప్తి.

# సత్తెనపల్లి అభివృద్ధికి కృషి...

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
సత్తెనపల్లి పట్టణంలో శుక్రవారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని టిడ్కో గృహాలు, షాదీఖానా, పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లను పరిశీలించి, పెండిరగ్ పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలి అని అధికారులకు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే పనులను వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా పక్కన పెట్టేసి, ఐదు సంవత్సరాల కాలం వృధా చేశారు అని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వెంటనే పెడిరగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గళ్ళా మాధవి సుడిగాలి పర్యటన

- పలు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**గుంటూరు, మహానాడు:**
గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళ మాధవి శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. పలు సచివా లయాలను సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 43వ డివిజన్లో ఉన్న 113,114 సచివాలయాలను సందర్శించగా సిబ్బంది అనేకమంది అందుబాటులో లేకపోవడంతో వారి మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.

43వ డివిజన్‌లో శానిటేషన్ సమస్య అధికంగా ఉన్నదని మీ దృష్టికి రాలేదా అని వారిని ప్రశ్నిం చారు. మాకు ఇళ్ల పట్టాలు ఇప్పించండని సుగాలి కాలనీ వాసులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కోరారు. 1 44వ డివిజన్ 137, 138 సచివాలయాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సంద ర్శించారు. అరుంధతి నగర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను సంద ర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. 44వ డివి జన్‌లో పలువురు పార్టీ కార్యకర్తలు చనిపోగా వారి పార్థివ దేహానికి



నివాళ్ళార్పించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. 45వ డివిజన్‌లోని ముత్యాల రెడ్డి నగర్ 1వ లైన్, ఎన్టీఆర్ కాలనీలను పరిశీలించారు.

# రేవంత్ రెడ్డి మగాడైతే సిటి సెంట్రల్ లైబ్రరీకి రావాలి

**(మొదటిపేజీ తరువాయి..)**

నిన్ను అడుగుతున్న.. నువ్వు ప్రామిస్ చేసిన 2 లక్షల ఉద్యోగాలేవీ ? క్యాలెండర్ లో తేదీలు మారుతున్నాయి. కానీ ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు ఏవీ? కాంగ్రెస్ వాళ్లు బయట కనబడితే నిరుద్యోగులు తన్ని తరిమే పరిస్థితి ఉంది. అందుకే నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చారు. అది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారు. మీ జాబ్ క్యాలెండర్ నిజమైతే అందులో 2 ఉద్యోగాలు కూడా ఎందుకు పెట్టలేదు?

దమ్ముంటే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు అశోక్ నగర్ కు రావాలి. మేమంతా కూడా వస్తాం. అశోక్ నగర్ లో విద్యార్థులు మీరు ఒక్క ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పిన సరే మేమంతా రాజీనామా చేస్తాం. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలంటూ మేము ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను మీరిచ్చిన ఉద్యోగాలని చెప్పుకుంటున్నారు. రేవంత్ మాట్లాడితే నువ్వు మగాడివైతే అంటాడు. ఆయన మగాడైతే సిటి సెంట్రల్ లైబ్రరీకి రావాలి. మీరు అక్కడికి వస్తే విద్యార్థులు మిమ్మల్ని తన్ని తరిమేస్తారు.

నిన్న రాత్రి జీవో నంబర్ 46 ను సవరించాలంటూ దిల్ సుఖ్ నగర్ లో అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. అటు బిల్లుల కోసం 1800 మంది సర్పంచులు సచివాలయం ముట్టడిస్తే వారిని అరెస్ట్ చేశారు. మార్పు, మార్పు అంటూ నిరుద్యోగులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఈ రేవంత్ రెడ్డి ఎవరితో గోక్కోకూడదో వారితో గొక్కున్నారు. కావాలనే నిరుద్యోగులను, యువతను రెచ్చగొట్టి



ఓట్లేయించుకొని అధికారంలోకి వచ్చారు. మీ జాబ్ క్యాలెండర్ బోగస్, అందులో తారీఖులు తప్ప ఏమీలేదు. దాని గురించి చర్చించాలని అడిగితే, స్పీకర్ గారు మాకు 2 నిమిషాలు కూడా సమయం ఇవ్వలేదు. రాష్ట్రంలో నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలకు సంబంధించిన అంశం కన్నా ప్రాధాన్యమైన అంశం ఇంకేముంది? ఈ అంశం మీద చర్చించాలంటే పారిపోయారు.



గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్ 3 లో ఉద్యోగాల సంఖ్య పెంచుతామని హామీ ఇచ్చారు. గ్రూప్- 1 లో 1: 100 పిలవాలంటే తప్పించుకున్నారు. జీవో నంబర్ 46 ను సవరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. జాబ్ క్యాలెండర్ పై చర్చిద్దామంటే మా పార్టీ నుంచి గెలిచి పార్టీ మారిన ఎమ్మెల్యేతో ఇష్టమొచ్చినట్లు తిట్టించారు.


ఆ ఎమ్మెల్యే బజారు బాషలో మాట్లాడిండు. మా కోవా లక్ష్మి అక్క ఆ భాష వినలేక మనం ఇక్కడ ఉండొద్దంటూ వెళ్లిపోదామని కోరారు. తెలంగాణ యువత తరపున మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇంత బజారు భాషలో మమ్మల్ని తిట్టిస్తారా? ఇంత దిగజారుడు, దివాళా కోరు ముఖ్యమంత్రిని ఎప్పుడు చూడలేదు.కాంగ్రెస్ వాళ్లను ఎక్కడికక్కడ కొట్టాలి.

ఈ శాడిస్ట్ ముఖ్యమంత్రి అందరినీ ఉసిగొల్పుతూ బజారు భాష మాట్లాడిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు. ఇలాంటి శాడిస్ట్ పనులు ఎక్కువ కాలం నడవవు. ఈ ఐదారు రోజుల అసెంబ్లీ సమావేశాల్లో ఏం జరగలేదని అర్థమై పోయింది. రేవంత్ రెడ్డి ఒక శాడిస్ట్ మా ఆడబిడ్డలను, మా ఎమ్మెల్యేలలను తిట్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు.

ఇవాళ తెలంగాణ శానస సభలో చీకటి రోజు. వాళ్ల బజారు బాష వినలేక మేము అక్కడ ఉండవద్దని వచ్చేశాం. బోగస్ జాబ్ క్యాలెండర్ విడుదల చేసినందుకు గన్ పార్క్ వద్ద కు వచ్చి నిరసన తెలుపుతున్నాం. హైదరాబాద్ విషయంలో సభలో తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్రం అప్పుల పాలైందంటూ తప్పుడు కూతలు కూశారు. ఈ రాష్ట్రం సంపద గల రాష్ట్రమని మేము లెక్కలతో చెప్పే సరికి చేసేదేమీ లేక సైలెంట్ అయ్యారు.

తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టించే చిల్లర ప్రయత్నం చేస్తున్న చిల్లర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ చేస్తున్న డ్రామాలు ఇకనైనా ప్రజలు అర్థం చేసుకోవాలి. ఆరు నూరైనా వందరోజుల్లో గ్యారంటీలు అన్నారు. కానీ ఇప్పటి వరకు హామీలను అమలు చేయలేదు. అందుకే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్నాం.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం, 03, ఆగస్టు 2024



## ‘సరిపోదా శనివారం’ నుంచి నాని పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ ‘సరిపోదా శనివారం’ ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్, సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్ గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ నాని పవర్ ప్యాక్డ్ లుక్ లో ఆదరగొట్టారు. రగ్గడ్ లో లుక్ లో చేతిలో వెపన్ పట్టుకుని పవర్ ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్ లో కనిపించారు. మూవీలో హైఆక్టేవ్ యాక్షన్ వుండబోతోందని ఈ పోస్టర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్తాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్-అడ్వెంచర్‌కు కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్ట్ 29, 2024న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది

## భారీ యాక్షన్ థ్రిల్లర్ ‘వేద’ ట్రైలర్

జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రధారులుగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ ‘వేద’. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్‌టైన్‌మెంట్, జె.ఎ.ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్ట్ 15న విడుదలవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ‘వేద’ అనే అమ్మాయి జీవితాన్ని తెలియజేసే చిత్రమే ఇది. న్యాయం కోసం ఆమె చేసే పోరాటాన్ని చూపించే సినిమా ఇది. మనిషి అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పే ధృఢమైన మనస్తత్వాన్ని, ఎదురు తిరిగి పోరాడే తత్వాన్ని ఈ కథ ద్వారా తెలియచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయాణంలో వేదకు తోడుగా, రక్షణ కవచంగా ఓ మాజీ సైనికుడు నిలబడ్డాడు. అతని అండతో ఆమె ఎంత వరకు పోరాడిందో తెలియజెప్పే కథాంశమే ఈ మూవీ. ‘వేద’ ట్రైలర్ చూస్తుంటే రోమాలు నిక్కబొడిచేంత యాక్షన్ సన్నివేశాలున్నాయని అర్థమవుతుంది. సినిమాలో హై యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ఆకట్టుకుంటున్నాయి. న్యాయం కోసం ప్రమాదకరమైన మార్గంలోకి వేద అనే అమ్మాయి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు ఆమెకు ఎదురయ్యే సవాళ్లను సినిమా మనకు ఆవిష్కరించే ప్రయత్నం చేస్తుంది. బాలీవుడ్ స్టార్ జాన్ అబ్రహం పేరు వినగానే మనకు ఆయన పోషించిన అద్భుతమైన యాక్షన్ పాత్రలు గుర్తుకు వస్తాయి.



ఈ చిత్రంతో మరోసారి ఆయన తనదైన పంథాలో మెప్పించారని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. “వేద” లాంటి సినిమాలో భాగం కావటం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తోంది. మంచి వైపు నిలబడాలని, పోరాటం చేయాలనే అందరినీ ప్రేరేపించే కథాంశంతో సినిమా తెరకెక్కింది ’ అన్నారు జాన్ అబ్రహం.



## ఆగష్టు 9న “తుఫాన్”

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ “తుఫాన్”. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో “తుఫాన్” సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. “తుఫాన్” సినిమా శ్రీ సిరి సాయి సినిమాస్ ద్వారా ఆగస్టు 9న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రీసెంట్ గా ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన స్నీక్ పీక్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఆడియన్స్ కు కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది “తుఫాన్” మూవీ.

## స్ట్రీమింగ్‌కు వస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ‘డార్లింగ్’

ప్రియదర్శి, నభా నటేష్ హీరో హీరోయిన్లుగా నటించిన రొమాంటిక్ ఎంటర్ టైనర్ “డార్లింగ్” ఇటీవలే థియేటర్స్ లో సందడి చేసింది. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ కు వినోదాన్ని అందించిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అయ్యింది. ఈ నెల 13వ తేదీ నుంచి



డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో “డార్లింగ్” స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ప్రైమ్ షో ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య “డార్లింగ్” సినిమాను నిర్మించారు. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల ఇతర కీలక పాత్రల్లో కనిపించారు. స్ప్లిట్ పర్సనాలిటీ ఉన్న భార్యతో భర్త పడే ఇబ్బందులను హిలేరియస్‌గా చూపిస్తూ ఆడియెన్స్‌ను ఎంటర్ టైన్ చేసిందీ సినిమా. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో “డార్లింగ్” మూవీ ప్రేక్షకులకు మరింతగా రీచ్ కానుంది.

## విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో కొత్తచిత్రం

అభిమానులు రౌడీ అని అభిమానంతో పిలుచుకొనే విజయ్ దేవరకొండ, తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో స్టార్‌గా ఎదగడమే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు




చేరువయ్యారు. విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే దేశ వ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టి ఉంటుంది. అలాంటి విజయ్, ‘మళ్ళీరావా’, ‘జెర్సీ’ చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు, జాతీయ అవార్డు విజేత గౌతమ్ తిన్ననూరితో చేతులు కలిపారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంతో అందరినీ థ్రిల్ చేయడానికి సిద్ధమవుతున్నారు. ‘విజయ్‌దేవరకొండ12’ అనే వర్కింగ్ టైటిల్ తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో ‘విజయ్‌దేవరకొండ12’ పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ చిత్రాన్ని అద్భుతంగా మలుస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో, అవిశ్రాంతంగా పని చేస్తోంది చిత్ర బృందం. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లో జరిగింది. ఇప్పటిదాకా 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ క్రమంలో చిత్ర విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 2025, మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

## ‘సర్దార్ 2’లో మాళవిక మోహన్

హీరో కార్తి ‘సర్దార్’ సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటివలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో ప్రారంభమైయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్ మిత్రన్ సర్దార్ 2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ నిర్మించనుంది. తాజాగా మేకర్స్ ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ చిత్రంలో బ్యూటీఫుల్ అండ్ ట్యాలెంటెడ్ మాళవిక మోహన్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సర్దార్ 2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్ లోతెరకెక్కుతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్ 2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ సి విలియమ్స్ ఫోటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్.విజయ్ వేలుకుట్టి ఎడిటర్. AP పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న “డార్లింగ్” డైలాగ్

గ్లామర్‌తో పాటు పర్ ఫార్మెన్స్‌తో మెప్పించగల హీరోయిన్ నభా నటేష్. ఆమె తన మొదటి సినిమా నుంచే అన్ని వర్గాల ఆడియెన్స్ ను ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోనూ నభా అట్రాక్టివ్ లుక్స్ తో పాటు మంచి పర్ ఫార్మర్ అనే పేరు తెచ్చుకుంది. లేటెస్ట్ మూవీ “డార్లింగ్” లోనూ నభా నటేష్ నటన హైలైట్ అయ్యింది. ఈ సినిమాలో ఆమె స్ప్లిట్ పర్సనాలటీ ఉన్న ఆనంది క్యారెక్టర్ లో తన పర్ ఫార్మెన్స్ తో అందరినీ ఆకట్టుకుంది. “డార్లింగ్” సినిమాలో నభా నటేష్ చెప్పిన డైలాగ్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎంతోమంది ఇన్ఫ్లుయెన్సర్స్ నభా డైలాగ్ తో రీల్స్ చేస్తున్నారు. నభా నటేష్ తన మొదటి సినిమా నన్ను దోచుకుందువటే నుంచే ఇలాంటి మంచి నటిగా పేరు తెచ్చుకుంది. అందంతో పాటు ఆకట్టుకునే పర్ ఫార్మెన్స్ చేయగల నాయికగా గుర్తింపు దక్కించుకుంది. కెరీర్ లో చిన్న గ్యాప్ తర్వాత టాలీవుడ్ లో మళ్లీ వరుస క్రేజీ ప్రాజెక్ట్స్ తో సందడి చేస్తోంది నభా నటేష్. ఆమె ఖాతాలో నిఖిల్ సరసన నటిస్తున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ “స్వయంభు” ఉంది.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144